జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 4 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :201 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 । సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 । చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనుల్లో
# వేగం పెంచండి

- గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనులపై పవన్ కల్యాణ్ సమీక్ష
- మడఅడవుల విస్తరణలో దేశంలోనే రెండోస్థానానికి చేరుకున్నామన్న పవన్
- ఈ ఏడాది మరింత బాధ్యతగా మడఅడవుల పెంపకం చేపట్టాలని వ్యాఖ్య
- మడ అడవుల స్థాపనకు అక్టోబర్ నుంచి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి



**అమరావతి**

తీర ప్రాంత రక్షణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనుల్లో వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పనుల పురోగతిపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. డివిజన్లవారీగా నిర్దేశించిన లక్ష్యం ఏ మేరకు పూర్తైంది? ఎన్ని మొక్కలు నాటారు? మడ అడవులు విస్తీర్ణంలో పెరుగుదల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీబీ జీ రాం జీ పథకంలో భాగంగా తీర ప్రాంత జిల్లాలకు అదనంగా మరో 70 లక్షల మొక్కలు కేటాయించారని గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్య సాధనకు ఇది అదనపు బలమని పేర్కొన్నారు. - మిగతా3లో

## ప్రధాని వీడియో తొలగింపునకు
# జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి

- మెటాతో పార్లమెంటరీ ప్యానెల్ చీఫ్
- అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు? అని మెటా అధికారులను ప్రశ్న
- "ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?
- క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది






## 19 మందితో కర్ణాటక మంత్రివర్గ విస్తరణ

- సీఎం డీకేతో కలిపి 33కు చేరిన మంత్రివర్గ సభ్యులు
- కార్యక్రమానికి హాజరుకాని సిద్ధరామయ్య

## శాంతిస్తున్న
# గోదావరి

- ప్రవాహం తగ్గినా లంక గ్రామాలకు చుట్టుముట్టా వరదే
- ధవళేశ్వరం వద్ద క్రమంగా తగ్గుతున్న వరద ప్రవాహం
- ఒకటో ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ
- కొనసాగుతున్న జలదిగ్బంధం
- పడవల్లోనే లంక వాసుల రాకపోకలు



**అమరావతి**

గోదావరికి ఎగువ నుంచి ప్రవాహం తగ్గింది. దీంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.5 అడుగులకు చేరింది. సముద్రంలోకి 9.73 లక్షల క్యూసెక్కుల వరద నీరు వెళ్తోంది. అయినా కోనసీమ జిల్లాను వరద చుట్టుముట్టే ఉంది. లంక గ్రామాలు జలదిగ్బంధంలోనే ఉన్నాయి. రాకపోకలకు



## బీజేపీ కంచుకోట కూలడానికి కారణాలివే

రాజకీయ చాణక్యుడి మాస్టర్ స్ట్రోక్.. బిహార్‌లో మారిన లెక్కలు!
30 ఏళ్ల బీజేపీ ఆధిపత్యానికి చెక్ పెట్టిన జన్ సురాజ్ పార్టీ
బీజేపీ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పీకే ఘనవిజయం
ప్రత్యక్ష రాజకీయాల్లో బోణీ కొట్టిన ఎన్నికల వ్యూహకర్త


## రేపు దేవరపల్లిలో వైఎస్ జగన్
# పర్యటన

పొగాకు కొనుగోలు కేంద్రం సందర్శన
కొనుగోళ్ల పరిశీలన--రైతులతో ముఖాముఖి



**అమరావతి**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 5న తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. దేవరపల్లి పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, కొనుగోళ్ల తీరును పరిశీలించడంతోపాటు ఆ రైతులతో నేరుగా మాట్లాడనున్నారు. - మిగతా3లో



## ఇక్రిశాట్‌కు క్రిస్పర్ కాస్9

- ఉచితంగా దీర్ఘకాలిక లైసెన్స్ ఇచ్చిన అమెరికా సంస్థలు
- సరికొత్త జన్యు సవరణ వంగడాల రూపకల్పనకు మార్గం సుగమం
- స్వల్ప వ్యవధిలోనే క్షేత్రస్థాయికి కొత్త వంగడాలు

## గ్రీన్‌ఫీల్డ్..
# రయ్ రయ్

- ఖమ్మం--దేవరపల్లి హైవేపై రాకపోకలకు అనుమతి
- 2017లో డీపీఆర్, రూ.3,573 కోట్లతో నిర్మాణం
- హైదరాబాద్ నుంచి రాజమండ్రి, వైజాగ్‌కు సులభంగా ప్రయాణం
- ఇతర మార్గాలతో పోలిస్తే తగ్గనున్న దూరాభారం




**ఖమ్మం/అమరావతి**

ఖమ్మం--దేవరపల్లి నేష నల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు 165 కి.మీ మేర నిర్మించిన ఈ రహదారి ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద మొదలై ఏపీలోని రాజమండ్రి సమీపాన ఉన్న దేవరపల్లి వద్ద ముగుస్తుంది. 2017లో ఈ ప్రాజెక్టుకు రూ.3,573 కోట్లతో కేంద్రం ద్వారా అనుమతులు మంజూరయ్యాయి. ఈ రహ దారి నిర్మాణంతో ఏపీ వెళ్లే వారికి సుమారు 100 కి.మీ. కలిసి రానుంది. చిన్నచిన్న పనులు మినహా నిర్మా ణం పూర్తవడంతో ఇన్నాళ్లు వైరా మండలం సోమవరం నుంచే అనుమతించిన వాహనా లను ఆగస్టు 1నుంచి - మిగతా3లో

# క్రీడారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి
- క్రీడలు శారీరక దృఢత్వంతో , మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి
- అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి
- ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్







**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఆముదాలవలస గౌరవ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు శిక్షణా అవకాశాలను మరింత విస్తరిస్తున్నామని చెప్పారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించి, క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో ఆడి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు, క్రీడాశాఖ అధికారులు, కోచ్‌లు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన







- ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు ప్రభుత్వం కృషి
- అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు
- గ్రామీల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత
- వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి
- గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనలు ప్రత్యేక శ్రద్ధ
- ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన సాగిస్తోందని ఆమదాల వలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలంలో అక్కుల పేట గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు ప్రజా పాలన ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. అక్కుల పేట గ్రామంలో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని వీడియో తొలగింపునకు జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి




ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక ఫేస్?బుక్? పోస్టు తొలగింపు వ్యవహారంపై కమ్యూనికేషన్స్, ఐటీ పార్లమెంటరీ స్థాయీ కమిటీ తీవ్రంగా స్పందించింది. పది రోజుల్లోగా తమ వైఖరిని లిఖితపూర్వకంగా స్పష్టం చేయాలని పార్లమెంటరీ ప్యానెల్ సోమవారం మెటాను కోరింది. దీనిపై మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలని ప్యానెల్ చైర్మన్? నిశికాంత్ దుబే సోమవారం అన్నారు. కాగా, మెటా బాధ్యతను నిర్ధారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ఇతర సభ్యులు డిమాండ్ చేశారు.

సామాజిక, డిజిటల్ వేదికలు– వాటి నియంత్రణ' అనే అంశంపై చర్చించేందుకు బీజేపీ సభ్యుడు దుబే నేతృత్వంలోని కమిటీ ఈ సమావేశం నిర్వహించింది. ఈ పార్లమెంటరీ ప్యానెల్ సమావేశం మూడు గంటలకు పైగా జరిగింది. కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవత్) కార్యదర్శి ఎస్. కృష్ణన్, స్నాప్‌చాట్, గూగుల్, ఎక్స్, మెటా (ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్), యూట్యూబ్ వంటి సామాజిక, డిజిటల్ మీడియా వేదికల ప్రతినిధులు కమిటీ ముందు హాజరయ్యారు.


"ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు?" అని మెటా అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో పొరపాటు జరిగిందని మెటా అధికారులు క్షమాపణలు చెప్పారు. అయితే, క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది. వీడియోను తాత్కాలికంగా తొలగించడానికి కారణమైన మెటా అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేసినట్లు సమాచారం. తమ ప్లాట్‌ఫారమ్‌లలో ఉన్న వివాదాస్పద, అభ్యంతరకరమైన కంటెంట్‌పై కంపెనీ తీసుకున్న చర్యల వివరాలను కూడా మెటాను సభ్యులు కోరినట్లు తెలుస్తోంది. మెటా భారతదేశం నుంచి భారీ ఆదాయాన్ని సంపాదిస్తున్నప్పటికీ, ఈ దేశ చట్టాలను పాటించడం లేదని ఎత్తి చూపారు. సోషల్ మీడియాలో అసమ్మతికి చోటు ఉండటం తప్పనిసరి అని, ప్రభుత్వ వ్యతిరేక కంటెంట్‌ను దేశద్రోహంగా పరిగణించకూడదని ప్యానెల్‌లోని ప్రతిపక్ష ఎంపీలు అన్నట్లు తెలుస్తోంది.

"ఆ వీడియోను ఐదు గంటల పాటు తొలగించినట్లు వారే (మెటా) అంగీకరించారు. రాత్రి 12:30 నుంచి ఉదయం 5:00 గంటల వరకు అది అందుబాటులో లేకుండా పోయింది. ఇది చాలా తీవ్రమైన విషయం. ఇలా మెటా ఒక వీడియోను తొలగించడం ఇది మొదటిసారి కాదు. 2024లో మార్క్ జుకర్‌బర్గ్ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని అస్థిరపరచడమే వారి మనస్తత్వం. ప్రధానమంత్రి వీడియోను ఐదు గంటల పాటు తొలగించారు. వారు హోం వ్యవహారాలు, ఐటీ మంత్రిత్వ శాఖల ఆదేశాలను వినరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియోను తొలగించినందుకు మార్క్ జుకర్‌బర్గ్ వ్యక్తిగతంగా క్షమాపణ చెప్పాలి. ఒకవేళ జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పకపోతే, సెక్షన్ 79 కింద వారికి ఉన్న సేఫ్ హార్బర్ రక్షణను వెనక్కి తీసుకోవాలి." అని దుబే అన్నారు. సమాచార సాంకేతిక చట్టంలోని ఈ నిబంధన ప్రకారం, సోషల్ మీడియా నెట్‌వర్క్‌లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ ప్లాట్‌ఫారమ్‌లోని థర్డ్–పార్టీ కంటెంట్‌కు చట్టపరంగా బాధ్యత వహించరు.

**ఇంతకీ ఏం జరిగింది?**

నీట్?– యూజీ 2026 పరీక్షల అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్? వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే జులై 23న ప్రధాని మోదీ మొదటిసారిగా నేరుగా యువతను ఉద్దేశించి ఫేస్?బుక్? వేదికగా మాట్లాడారు. అందులో పరీక్ష పేపర్ లీకేజీలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇందుకోసం మరింత కఠినమైన చట్టపరమైన నిబంధనలను కేంద్ర మంత్రివర్గం ముందుకు తీసుకువస్తామని తెలిపారు. అయితే ఫేస్?బుక్? జులై 28 తెల్లవారుజామున ఈ వీడియో యాక్సెస్?ను కొద్దిసేపు నిలిపివేసింది. ఫలితంగా మోదీ పెట్టిన వీడియో పోస్టు కనిపించకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను తీవ్రంగా పరిగణించింది. ప్రధాని మోదీ పోస్టు ఎందుకు తొలగించారో చెప్పాలంటూ, మెటా గ్లోబల్ పబ్లిక్? పాలసీ హెడ్?కు ఐటీ మంత్రిత్వశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో దిగి వచ్చిన మెటా కేంద్ర ప్రభుత్వానికి క్షమాపణ చెప్పింది. "ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను పొరపాటున తొలగించడం జరిగింది. ప్రస్తుతం దీనిని తిరిగి పునరుద్ధరించాం" అని మెటా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇక్రిశాట్‌కు క్రిస్పర్ కాస్9 సాంకేతికత!



ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని చిన్న, సన్నకారు రైతుల ఆహార భద్రత, వాతావరణ మార్పులను తట్టుకునే సరికొత్త జన్యు సవరణ వంగడాల రూపకల్పన దిశగా హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్) ఒక చరిత్రాత్మక మైలురాయిని సాధించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన జన్యు సవరణ (జీన్ ఎడిటింగ్) పరిజ్ఞానమైన 'క్రిస్పర్ కాస్9'ను సుదీర్ఘకాలం పాటు ఉపయోగించుకునేందుకు అమెరికా కంపెనీల నుంచి ఇక్రిశాట్ తాజాగా హక్కులు పొందింది. క్రిస్పర్ కాస్9 సాంకేతికతపై ప్రధాన పేటెంట్లు అమెరికా సంస్థలకు ఉన్నాయి. మన దేశంలో శాస్త్రవేత్తలు పరిశోధనల స్థాయిలో ప్రయోగశాలల్లో దీన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, దాని ఆధారంగా రూపొందించిన జన్యుమార్పిడి విత్తనాలను వాణిజ్యపరంగా రైతుల వద్దకు తీసుకెళ్లటానికి అత్యధిక లైసెన్సింగ్ రుసుం చెల్లించాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో క్రిస్పర్ కాస్9 జన్యుసవరణ సాంకేతికత సొంతదారులైన అమెరికా సంస్థలు కోర్టేవా అగ్రిసైరీన్స్, బ్రాడ్ ఇరీన్‌స్టిట్యూట్‌లు మానవతా దృక్పథంతో ఇక్రిశాట్‌కు ఉచితంగా దీర్ఘకాలిక లైసెన్స్ ఇవ్వటం విశేషం. తద్వారా ఎలాంటి పేటెంట్ వివాదాలు లేకుండా, అతి తక్కువ ఖర్చుతో ఇక్రిశాట్ పరిశోధనలు పూర్తి చేసేందుకు, లైసెన్సింగ్ రుసుము నుంచి మినహాయింపు పొందేందుకు అవకాశం ఏర్పడింది. ఇదో మైలురాయి: ఇక్రిశాట్ డీజీ: ఈ ఒప్పందం ద్వారా అభివృద్ధి చేసే పంటల విత్తనాలపై పేటెంట్ భారం ఉండదు కా బట్టి, ఆసియా, ఆఫ్రికాలోని పేద రైతులకు వాతావరణ మార్పు ల వల్ల సంభవించే అనావృష్టి, తీవ్రమైన కరువు, కొత్త రకం తెగుళ్లను తట్టుకునే కంది, శనగ, వేరుశనగ, జొన్న, సజ్జ, ఇతర చిరుధాన్యాలకు సంబంధించి సరికొత్త జన్యుసవరణ విత్తనాలు అతి తక్కువ ధరలోనే అందుబాటులోకి వస్తాయి. 'ఈ ఒప్పందం ఇక్రిశాట్‌కు, మెట్ట వ్యవసాయంపై ఆధారపడిన లక్షలాది మంది చిన్న రైతులకు, వారి కుటుంబాలకు ఒక పరివర్తనాత్మక మానవతా మైలురాయి' అని ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాంశు పాఠక్ సోమవారం ఒక ప్రకటనలో అభివర్ణించారు. కాగా సాధారణ సాంప్రదాయ పద్ధతిలో వాతావరణ మార్పుల ను తట్టుకునే కొత్త పంట రకాన్ని తయారు చేయటానికి 10--15 ఏళ్లు పడుతుందని, ఈ ఒప్పందం ద్వారా క్రిస్పర్ కాస్9ను నేరుగా వాడటం వల్ల 3--5 సంవత్సరాల్లోనే కొత్త వంగడాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## 19 మందితో కర్ణాటక మంత్రివర్గ విస్తరణ




బెంగళూరు: కర్ణాటకలో ఆశావహులు ఎంతో ఆశతో ఎదురు చూసిన మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు జరిగింది. బెంగళూరు లోక్‌భవన్‌లో సోమవారం సాయంత్రం 19 మంది కొత్త మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. జూన్ 3వ తేదీన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎప్పటికప్పుడు మంత్రివర్గ విస్తరణ పెండింగ్‌లో పడుతూ వచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ అందడంతో కేబినెట్ విస్తరణకు మార్గం సుగమం అయింది. జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు అదే రోజు మొత్తం 13 మంది నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తాజా విస్తరణతో ముఖ్యమంత్రితో సహా మొత్తం మంత్రివర్గ సభ్యుల సంఖ్య 33కు చేరింది. సిద్ధరామయ్య మంత్రివర్గ సభ్యుల సంఖ్య 34 కావడం గమనార్హం. కాగా సిద్ధరామయ్య మంత్రివర్గంలో ఉన్న దాదాపు 19 మంది డీకే మంత్రివర్గంలో స్థానం సంపాదించుకోవడం గమనార్హం. సీనియారిటీ, పలుకుబడికి జాబితాలో ప్రాధాన్యత లభించినట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్, కేపీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా తదితరులు పాల్గొన్నారు. తాజా మాజీ సీఎం సిద్ధరామయ్య, బీజేపీ, జేడీఎస్ నేతలు గైర్హాజరయ్యారు.

**చివరి క్షణంలోనూ మార్పులు.. చేర్పులు**

తాజామంత్రివర్గ విస్తరణ జాబితాలో తొలుత ఒక మహిళ పేరు ఉన్నప్పటికీ.. అటు తర్వాత వేరొకరితో ఆ స్థానాన్ని భర్తీ చేయడం గమనార్హం. దీనితో డీకే మంత్రివర్గంలో మహిళలకు ప్రాతినిధ్యం దక్కని పరిస్థితి నెలకొంది. చివరి మూడు గంటల్లోనే మూడు సార్లు మంత్రులు, స్పీకర్ అభ్యర్థుల జాబితా మారడం గమనార్హం. తొలి జాబితాలో చోటు దక్కించుకున్న ఎమ్మెల్సీ గాయత్రీ శాంతేగౌడను చివరి నిమిషంలో తప్పించి తాజా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బోసురాజుకు అవకాశం ఇచ్చారు. అలాగే తొలి జాబితాలో మహంకాళు వైద్య పేరు ఉంటే, దీనిని తొలగించి తాజా మాజీ మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్‌తో భర్తీ చేశారు. తమకు తాజా విస్తరణలో చోటు లభించకపోవడంతో పలువురు సీనియర్లు, ఆశావహులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. కొందరు ఏకంగా శాసన సభ్యత్వానికే రాజీనామా సమరి?పస్తామని బెదిరించే వరకూ పరిస్థితి వెళ్లింది. అయితే అసమ్మతిని సహించబోమని అధిష్టానం స్పష్టం చేసింది.

**కొత్తగా మంత్రివర్గంలో చేరిన 19 మంది మంత్రులు..**

1. డాక్టర్ అజయ్‌సింగ్, 2. హెచ్‌సీ బాలకృష్ణ, 3. కేఎస్ బసవంతప్ప, 4. బసవ రాజరాయరెడ్డి, 5. ఎన్.చలువరాయస్వామి, 6. లక్ష్మణ సవది, 7. సారెకొప్ప మధు బంగారప్ప, 8. ఎస్ఎస్.మల్లికార్జున్, 9. బి.నాగేంద్ర, 10. నరేంద్ర స్వామి, 11. పుట్టరంగశెట్టి, 12. టి.రఘుమూర్తి, 13. రిజ్వాన్ అర్షద్, 14. రుద్రప్ప లమాణి, 15. సంతోష్ ఎస్.లాడ్, 16. కేఎం శివలింగేగౌడ, 17. శివరాజ్ తంగడగి, 18. విజయానంద కాశప్పనవర్, 19. జమీర్ అహ్మద్‌ఖాన్

## సుప్రీంకోర్టులో జడ్జిల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే కీలక బిల్లుకు లోక్‌సభ సోమవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న మొత్తం 34 మంది న్యాయమూర్తుల సంఖ్యను 38కు పెంచే ఉద్దేశంతో తీసుకొచ్చిన సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు–2026ను విపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. దీంతో ఈ ఏడాది మే నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. లోక్‌సభ సమావేశం ప్రారంభమైనప్పటి నుంచే ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు.

# శాంతిస్తున్న గోదావరి

-మొదటిపేజీ తరువాయి

అయినవిల్లి మండలంలోని పలు లంక గ్రామాలను వరద వీడటం లేదు. లంకల ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. అయినవిల్లిలంక, వీరవల్లిపాలెం, అద్దంకివారి లంక, కొండుకుదురు లంకగ్రామాలు వరద గుప్పిట్లోనే ఉన్నాయి. కొండుకుదురు లంకలోని ఆర్ల అక్కమ్మ తల్లి ఆలయాన్ని వరద చుట్టుముట్టింది. గౌతమీ గోదావరి నదిలో వరద పెరుగుతుండటంతో కోటిపల్లి కుమ్మరి సావరం వద్ద ఏటిగట్టు బలహీనపడింది. ఏటిగట్టును పటిష్టం చేసేందుకు అధికారులు ఇసుక బస్తాలను సిద్దం చేశారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా రివెట్‌మెంట్‌ను నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పి.గన్నవరం మండలం చాకలిపాలెం సమీపంలోని కనకాయలంక కాజ్‌వే ముంపులోనే ఉంది. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి సముద్రంలోకి విడిచిపెట్టే వరద 6 లక్షల క్యూసెక్కులకు తగ్గితే కానీ కనకాయలంక కాజ్‌వే ముంపు నుంచి బయటపడే అవకాశం ఉండదు. అప్పటిదాకా గ్రామస్థులు మరపడవలను ఆశ్రయించక తప్పని పరిస్థితి నెలకొంది. వశిష్ట వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి గోదావరి నది పాయలు పొంగి ప్రవహిస్తుండటంతో వరద ఉద్ధృతంగానే కొనసాగుతోంది.

లంకభూముల్లోని ఉద్యాన పంటలు ముంపు బారినపడ్డాయి. పి.గన్నవరం, మామిడికుదురు, ముమ్మిడివరం, అయినవిల్లి, కొత్తపేట, రావులపాలెం, మలికిపురం సహా పలు మండలాల్లో సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కూరగాయల పంటలు, అరటితోటలు జలమయమయ్యాయి. ముమ్మిడివరం మండలం పరిధిలోని గురజాపులంక, కూనలంక, లంకాఫ్ ఠాణేలంక గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. కె.గంగవరం మండలంలో 5000ల ఎకరాల్లోని కూరగాయల పంటలు నీటమునిగాయి. వరద తగ్గుముఖం పడుతున్న ప్రాంతాల్లో



సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ మేరకు కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్?కుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద అనంతర సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చూడాలని తెలిపారు. తాగునీటి సమస్యలను 4 నుంచి 5 గంటల్లోగా పూర్తిగా పరిష్కరించాలని స్పష్టంచేశారు. ముంపు ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు వైద్య శిబిరాలు కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు.

మరోవైపు తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం త్యాజంపూడిలో బర్ల, మురుగు వాగుపై అడ్డంగా తూరలు పెట్టడంతో సుమారు వంద ఎకరాల వరి పంట నీట మునిగిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. కోరుమామిడి గ్రామానికి చెందిన ఓ రైతు ఎలాంటి అనుమతులు లేకుండా తూరలతో అడ్డుగా వంతెన నిర్మించడంతో 3 రోజులుగా పంట నీటమునిగిందని వారు ఆరోపించారు.

# మార్కెట్లో నకిలీ 'వైజాగ్ టీఎంటీ' కడ్డీలు

## ఆర్ఐఎన్ఎల్ హెచ్చరిక

సొంతింటి కలను నిజం చేసుకునేందుకు ఇల్లు కడుతున్నారా? భవన నిర్మాణాలకు వాడే స్టీల్ కొనుగోలు చేస్తున్నారా? అయితే మీరు కచ్చితంగా అప్రమత్తం కావాల్సిందే. మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన, నమ్మకమైన బ్రాండ్ 'వైజాగ్ టీఎంటీ' పేరుతో నకిలీ స్టీల్ కడ్డీలు విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి. ఈ మేరకు విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి (విశాఖ స్టీల్ ప్లాంట్) చెందిన కార్పొరేట్ సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఖాతాదారులకు, ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. నకిలీ ఉత్పత్తుల పట్ల ప్రజలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### నాసిరకం ప్యాకింగ్

విశాఖ ఉక్కు కర్మాగారానికి చెందిన ప్రతిష్టాత్మక బ్రాండ్ 'వైజాగ్ టీఎంటీ'. దీనికి మార్కెట్లో ఎంతో విశ్వసనీయత ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. వైజాగ్ టీఎంటీ పేరుతో నకిలీ, నాసిరకం స్టీల్ కడ్డీలను విక్రయిస్తున్నట్లు సంస్థ దృష్టికి వచ్చింది. ప్యాకింగ్ విషయంలోనూ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. అచ్చం వైజాగ్ స్టీల్ తరహాలోనే ప్యాకింగ్ చేస్తూ మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి మోసపూరిత ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది.

### ప్రమాదంలో భవనాల భద్రత

ఇల్లు, వాణిజ్య సముదాయాలు లేదా ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణంలో స్టీల్ పాత్ర అత్యంత కీలకం. నకిలీ బ్రాండ్లతో వస్తున్న నాసిరకం స్టీల్ కడ్డీలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండవు. ఇవి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉంటాయి. వీటిని వాడటం వల్ల నిర్మాణాల భద్రత, బలం దెబ్బతింటాయి. భవిష్యత్తులో భవనాలు



కూలిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. మన్నిక లేని ఈ నకిలీ కడ్డీలను కొనుగోలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### 'అసలైన వైజాగ్ టీఎంటీని మాత్రమే కొనండి'

వినియోగదారులు, కాంట్రాక్టర్లు స్టీల్ కొనుగోలు చేసేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. కేవలం ఒరిజినల్ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి. ప్రతి అసలైన టీఎంటీ కడ్డీపై 'వైజాగ్ టీఎంటీ' అనే బ్రాండ్ పేరు స్పష్టంగా ముద్రించి ఉంటుంది. కొనుగోలు చేసే సమయంలో ప్రతి కడ్డీపై ఈ మార్కు ఉందో లేదో ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. నమ్మకమైన, అధికారిక డీలర్ల వద్ద మాత్రమే స్టీల్ కొనుగోలు చేయడం ఉత్తమమని సంస్థ సూచిస్తోంది.

### సందేహాలుంటే ఇక్కడ సంప్రదించండి

కొనుగోలుదారులు తాము కొంటున్న స్టీల్ అసలైనదో, నకిలీదో తెలుసుకోవడానికి ఆర్ఐఎన్ఎల్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఒరిజినల్ ఉత్పత్తుల కొనుగోలు కోసం లేదా నకిలీ ఉత్పత్తుల నిర్ధారణ కోసం దగ్గర్లోని ఆర్ఐఎన్ఎల్ బ్రాంచ్ ఆఫీసు లేదా మార్కెటింగ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. బ్రాంచ్ సేల్స్ ఆఫీసుల వివరాలు, సంబంధిత అధికారుల కాంటాక్ట్ నంబర్లను సంస్థ అధికారిక వెబ్ సైట్ ఞఞఞ.జఱఓుఞ్రరవవశ్రీ.ఎశీఎ లో పొందుపరిచారు. ఈ వెబ్ సైట్ లోని 'మార్కెటింగ్' విభాగంలోకి వెళ్లి 'నెట్ వర్క్' ఆప్షన్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ఆర్ఐఎన్ఎల్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డీజీఎం జే. మల్లికార్జునరావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్

## అధికారిక బులెటిన్ విడుదల చేసిన ఏపీ అసెంబ్లీ

ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినె విరూపాక్షిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధికారిక బులెటిన్ విడుదల చేసింది. ఆగస్టు 2న తెల్లవారుజామున 3 గంటలకు కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామంలోని ఆయన నివాసంలో ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేసినట్లు వెల్లడించింది. చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 37/2026 కేసులో ఎమ్మెల్యే బుసినె విరూపాక్షిని ఏ-1గా చేర్చినట్లు బులెటిన్‌లో వెల్లడించింది. క్రైమ్ నంబర్ 38/2026 కేసులో కూడా ఆయన ఏ-1 నిందితుడిగా ఉన్నట్లు తెలిపింది. ఈ కేసులో భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అఘాయిత్యాల నిరోధక చట్టంలోని సెక్షన్లు కూడా నమోదు చేసినట్లు శాసనసభ సభ్యులకు అధికారికంగా తెలిపింది. ఈ మేర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.

### అసలేం జరిగింది?

కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం సంగాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గురునాథ్, వైఎస్సార్సీపీ కార్యకర్త గిరి శనివారం ఏదో విషయమై ఫోన్లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో గిరి ఇంటికి గురునాథ్‌తో పాటు టీడీపీకే చెందిన సుధాకర్, చంద్రశేఖర్, నేమకల్లు గ్రామానికి నాగరాజు, శివ వెళ్లారు. వారి మధ్య తోపులాట జరగడంతో గ్రామస్థులు నచ్చజెప్పి పంపేశారు. తనను టీడీపీ కార్యకర్త దూషించాడని ఎమ్మెల్యే విరూపాక్షికి గిరి ఫిర్యాదు చేశాడు.



### 50 మంది వాహనాల్లో

దీంతో చిప్పగిరి నుంచి విరూపాక్షి తన కుమారుడు చంద్రశేఖర్, ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు ఆయన కుమారుడు మధు తదితరులు సుమారు 50 మంది వాహనాల్లో కర్రలు, రాళ్లు, రాడ్లతో తొలుత సంగాల వెళ్లారు. అక్కడ టీడీపీ కార్యకర్త చంద్రశేఖర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆ తర్వాత వారంతా నేమకల్లు వెళ్లారు. అక్కడ రాళ్లు రువ్వుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు కింది పడిపోవడంతో అతని చేయి విరిగింది. దీనికి టీడీపీకు చెందిన నాగరాజు కారణమని భావించిన ఎమ్మెల్యే విరూపాక్షి, అనుచరులు అతని ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన భార్య సుచిత్రతో అభ్యంతరకరంగా ప్రవర్తించారు. ఆమె దుస్తులను చించివేశారు. ఇంట్లోకి దూసుకెళ్లి టీవీ, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. నాగరాజును చంపేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. దీంతో నాగరాజు బయటకు వచ్చి వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆయనపైనా దాడికి దిగారు. కుటుంబసభ్యులు ప్రతిఘటించడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే విరూపాక్షి దాడికి వెళ్లబోతున్నారని సంకేతాలు రావడంతో ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి ముందే వారించారు. అయినా, వినిపించుకోలేదని తెలిసింది.

## గ్రీన్‌ఫీల్డ్.. రయ్‌రయ్

-మొదటిపేజీ తరువాయి

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు ప్రారంభ స్థానం నుంచి అనుమతిస్తున్నారు.

### 2017లో రూ.3,573 కోట్లతో...

భారత్ మాల ఎకనామిక్ కారిడార్ పథకం కింద ఖమ్మం--దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టారు. తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఖమ్మంరూరల్ మండలం తల్లంపాడు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి సమీపంలో ఉన్న దేవరపల్లి వరకు 165 కిలోమీటర్ల నిడివితో నిర్మించగా, తెలంగాణలో 90 కి.మీ., ఏపీలో 75 కిలోమీటర్ల మేర ఈ రహదారి ఉంటుంది. 2017లో డీపీఆర్ సిద్ధం కాగా, రూ.3,573 కోట్లతో కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. 2018 నాటికే భూసేకరణ పూర్తి చేశారు. ఈ రహదారి నిర్మాణంలో పలు అడ్డంకులు ఎదురైనా ఎట్టకేలకు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

### తగ్గనున్న ప్రయాణ సమయం

ఈ హైవే అందుబాటులోకి రావడంతో హైదరాబాద్, రాజమండ్రి, విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం ఉండదు. తద్వారా సుమారు 56 కి.మీ., సూర్యాపేట నుంచి చూస్తే దాదాపు 100 కి.మీ. దూరం తగ్గుతుంది. గతంలో సూర్యాపేట నుంచి విజయవాడ మీదుగా రాజమండ్రి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టేది. కొత్త హైవేతో కేవలం ఐదు గంటల్లోనే గమ్యం చేరుకోవచ్చు. ఈ కారిడార్ ద్వారా ఏపీలోని ఏడు జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, కోల్‌కతా వరకు నేరుగా అనుసంధానం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

### ప్రత్యేకతల రహదారి

ఖమ్మం--దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే అనేక ప్రత్యేకతలను సంతరించుకుంది. తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్‌వేగా చెప్పవచ్చు. నిర్ణీత ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద మాత్రమే ప్రవేశం కల్పిస్తూ ప్రతీ 18 కి.మీ.కు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ వసూలుకు 'క్లోజ్డ్ టోలింగ్ సిస్టం'ను అందుబాటులోకి తెచ్చారు. భద్రతా కోణంలో ఐదుచోట్ల అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఏటీఎంఎస్), ప్రతీ రెండు కి.మీ.కు 360 డిగ్రీల సీసీ కెమెరాలు, సోలార్ దీపాలు, ప్రతీ ఐదు కి.మీ.కు ఒక ఎమర్జెన్సీ ఓపెనింగ్‌లు ఏర్పాటు చేశారు. అతివేగం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను ఏఐ కెమెరాల ద్వారా గుర్తించి నేరుగా చలాన్లు జారీ చేస్తారు. ప్రతీ 50 కిలోమీటర్లకు ఐదు ఎకరాల విస్తీర్ణంలో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్‌ల వంటి సదుపాయాలు కల్పించే పనులు మొదలయ్యాయి. క్యూఆర్ కోడ్ ద్వారా సమీప పోలీస్‌స్టేషన్, పెట్రోల్ బంక్ వివరాలు తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఈ హైవేపై గరిష్టంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వీలుంది.

### గ్రీన్‌ఫీల్డ్ హైవే వివరాలు

ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు దూరం 165 కి.మీ.
తెలంగాణలో నిడివి 90 కి.మీ.
ఆంధ్రప్రదేశ్‌లో నిడివి 75 కి.మీ.
మొత్తం వ్యయం రూ. 3,573 కోట్లు

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ పనుల్లో వేగం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించడం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చినందుకు కృషి చేసిన అధికారులకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలియజేశారు. ఎల్?నినో వంటి అసాధారణ వాతావరణ పరిస్థితుల నుంచి తీరాన్ని రక్షించుకోవడంలో గ్రీన్ వాల్ ప్రాజెక్టు కీలకమన్నారు. 1053 కిలోమీటర్ల తీరం పొడవునా 5 కిలోమీటర్ల వెడల్పున హరితగోడను ఏర్పాటు చేస్తున్నామని ఈ ఏడాది 8888 హెక్టార్లలో గ్రీన్ వాల్ విస్తరణ జరగనుందని వివరించారు. తాటి చెట్లు గాలి నిరోధక వ్యవస్థగా నిలుస్తాయని చెప్పారు. అందుకే తాటివనాలు, సామాజికవనాల ఏర్పాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పవన్ సూచించారు.

727 హెక్టార్లలో : మడ అడవుల స్థాపనకు అక్టోబర్ నుంచి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, ఈ ఏడాది మరింత వేగంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అధికారులను పవన్ ఆదేశించారు. గ్రీన్ వాల్ కార్యాచరణ ప్రణాళికల్లో భాగంగా 5000ల హెక్టార్లలో తాటి వనాలు నాటుతున్నామని, గ్రీన్ క్లైమేట్ ఫండ్ కింద మరో 1993 హెక్టార్లను దేశీయ మొక్కలతో నింపుతామని వివరించారు. 727 హెక్టార్లలో షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్లు లక్ష్యాలుగా నిర్దేశించినట్లు చెప్పారు. గ్రేట్ గ్రీన్ వాల్ కింద 5 కిలోమీటర్ల వెడల్పుతో తీరానికి మూడంచెల రక్షణ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.

మొదటి వలయంలో మడ అడవుల పునరుద్ధరణ, షెల్టర్ బెల్ట్‌ల మొక్కల పెంపకం, రెండు, మూడు వలయాలను కమ్యూనిటీ బఫర్ జోన్లుగా గుర్తించి గ్రామ వనాలు, సామాజిక వనాలు, వ్యవసాయ వనాల పెంపకాన్ని ప్రజలు, వివిధ శాఖల సమన్వయంతో చేపడుతున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. ఏపీ గ్రీనింగ్ అండ్ క్లైమెట్ ఛేంజ్ మిటిగేషన్ సొసైటీ ద్వారా గ్రీన్?వాల్ లక్ష్య సాధన దిశగా అన్ని శాఖలను సమన్వయం చేస్తున్నట్లు పవన్? కల్యాణ్? తెలిపారు.

## రేపు దేవరపల్లిలో వైఎస్ జగన్ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

పర్యటనలో భాగంగా బుధవారం ఉ.9.30 గంటలకు వైఎస్ జగన్ తాడేపల్లిలో బయల్దేరి, ఉ.10.30కు దేవరపల్లి చేరుకుంటారు. అక్కడి పొగాకు కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కొనుగోళ్లను పరిశీలిస్తారు. అనంతరం.. పొగాకు రైతులతో ముఖాముఖి నిర్వహించి, పంట సాగు, గిట్టుబాటు ధర, కొనుగోళ్లు, సమస్యలు తదితర అంశాలను నేరుగా వారిని అడిగి తెలుసుకుంటారు.

## వీర మహిళలకు పెద్ద పీట....

**కాకినాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. పార్టీ పదవుల్లోనూ, ఇకపై ప్రభుత్వ నియామకాల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. గత కొన్ని రోజులుగా పార్టీ పదవులపై కసరత్తుచేస్తున్న పవన్ కల్యాణ్ జనసేనలో మహిళలకు ప్రాధాన్యత తక్కువగా ఉందని గుర్తించారు. అలాగని జనసేనలో మహిళనేతలకు కొదవలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక మహిళకు మాత్రమే అవకాశం ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో కొందరికి కట్టబెట్టినా వారు పెద్దగా హైలెట్ కాలేదు. అందుకే ఈసారి పార్టీ పదవుల్లో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు తెలిసింది. నేతలు ఏదో ఒక వివాదంలో చిక్కుకోవడం పవన్ కల్యాణ్ కు ఇబ్బందిగా మారింది. అదే మహిళలయితే పార్టీ కోసం, తన మాటకు కట్టుబడి నియోజకవర్గంలో పనిచేస్తారని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినా, ముందుగా పార్టీ పదవుల్లో వారికే అగ్రతాంబూలం ఇవ్వాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జుల విషయంలో జరుపుతున్న కసరత్తులో మహిళ పేర్లను ఎక్కువగా పవన్ పరిశీలిస్తున్నారని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళ రిజర్వేషన్లు కూడా అమలు కానుండటంతో పాటు మహిళలయితే వివాదాలకు దూరంగా ఉంటారని పవన్ కల్యాణ్ విశ్వసిస్తున్నారు. జనసేనలో వీర మహిళలకు ప్రత్యేక స్థానం ఉంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ వీర మహిళలున్నారు. వారిలో బలమైన సామాజికవర్గం, ఆర్థిక పరిస్థితులను చూసిన తర్వాత పార్టీ పదవులకు ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. జిల్లా అధ్యక్షులుగా కూడా ఎక్కువ మంది మహిళలకు అవకాశమిస్తే తమకు రాజకీయంగా మైలేజీ దొరకడమే కాకుండా, ఇబ్బందులు కూడా ఉండవని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అనేక జిల్లాల్లో పార్టీ జిల్లా అధ్యక్షులు నాయకత్వం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయకపోవడంతో ప్రకాశం, నెల్లూరు జిల్లాల పార్టీ కార్యవర్గాన్ని అప్పట్లో రద్దు చేశారు. ఇప్పుడు దాదాపు అన్ని పదవులు రద్దయ్యాయి. అలాగే పార్టీ అధికార ప్రతినిధులుగా మహిళలకే చోట కల్పించాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి


## వైసీపీలో సాహూ ఆన్ డ్యూటీ..

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తను మార్చినట్లు తెలిసింది. కపిల్ సాహును ఆయన నియమించుకున్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. జగన్ పర్యటనలను డిజైన్ చేయడంతో పాటు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా నివేదికలను కపిల్ సాహు టీం జగన్ కు అందిస్తున్నట్లు సమాచారం. అందుకే జగన్ ఈసారి ఎన్నికల్లో తమదే గెలుపు అన్న ఆత్మవిశ్వాసంతో ఉన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు.

# గ్యాస్ రేట్లు తగ్గితే.. హోటల్ బిల్లులు ఎందుకు తగ్గవు బాస్?

**పెంచేటప్పుడు ఉన్న తొందర..**
**తగ్గించేటప్పుడు ఏమైంది?అధికారుల పర్యవేక్షణ ఏది?**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**దగొల్లప్రోలు పట్టణ పరిధిలో హోటల్స్,టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు. గతంలో ఇరాన్-అమెరికాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా గ్యాస్ కొరత విపరీతంగా ఏర్పడిన విషయం తెలిసిందే.ఆ సమయంలో గ్యాస్ సిలిండర్లు దొరకడం లేదంటూ కట్టెల పొయ్యిలపై వంటలు చేస్తున్నామని నెపాలు చెబుతూ హోటల్ యజమానులు టిఫిన్ల ధరలను ఏకంగా 50 శాతం పైగా పెంచేశారు.అప్పట్లో పరిస్థితులను అర్థం చేసుకున్న వినియోగదారులు కూడా పెంచిన ధరలకే టిఫిన్లు కొనుగోలు చేశారు.అప్పటి వరకు రూ.20 ఉండే నాలుగు ఇడ్లీల ధరను రూ.30కి పెంచగా రూ.25 ఉండే దోశను రూ.40కి, రూ.30 ఉన్న పరోటాను రూ.40కి,అలాగే రూ.20 ఉన్న ఊతప్పం ధరను రూ.30కి,20 రూపాయలు ఉండే పూరి ధర 30 కు పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు.ప్రస్తుతం అంతర్జాతీయంగా యుద్ధం నిలిచిపోవడం,పరిస్థితులు సద్దుమణగడంతో గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చింది.డొమెస్టిక్ సిలిండర్ తో పాటు కమర్షియల్ సిలిండర్లు సరఫరా కూడా యధావిధిగా జరుగుతుంది.దీనికి తోడు ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను కూడా క్రమంగా తగ్గిస్తూ వస్తోంది.దీంతో





పట్టణంలోని హోటల్ నిర్వాహకులంతా మళ్లీ గ్యాస్ పొయ్యిలపైనే వంటలు చేయడం ప్రారంభించారు.పరిస్థితులు అనుకూలించి,పెట్టుబడి ఖర్చులు తగ్గినప్పటికీ హోటల్ యజమానులు మాత్రం పెంచిన ధరలను ఏమాత్రం తగ్గించడం లేదు.పాత ధరలకే విక్రయాలు సాగిస్తూ సామాన్య ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు. అధిక ధరల వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని, హోటల్ నిర్వాహకులు మాత్రం భారీగా లాభాలు గడిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**హోటల్స్ లో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం**

ధరల దోపిడీయే కాకుండా గొల్లప్రోలు పట్టణ పరిధిలోని పలు హోటల్స్ లో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ (గృహ అవసరాలకు వినియోగించే) సిలిండర్లను యదేచ్ఛగా వినియోగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా చాలా హోటల్స్ లో కనీస పరిశుభ్రత పాటించకుండా నడుపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి అపరిశుభ్రత హోటల్స్ లో టిఫిన్లు, భోజనాలు తింటున్న పలువురు రోగాల బారిన పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారుల హక్కులను కాలరాస్తున్న హోటల్స్ నిర్వాహకులపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెంచిన టిఫిన్ ధరలను నియంత్రించడంతో పాటు నిబంధనలను ఉల్లంఘిస్తున్న హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తాటిపర్తి పుంత రోడ్డు కబ్జాఅధికార పార్టీ ముసుగులో రైస్ మిల్లు యజమాని బరితెగింపు!

**నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ నిర్మాణం.. లంచాలకు దాసోహమైన అధికారులు?**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**అధికార బలం, రాజకీయ అండదండలు ఉంటే చాలు ప్రభుత్వ ఆస్తులను,చివరకు రైతుల నోటి కూడును కూడా యథేచ్ఛగా మింగేయవచ్చని నిరూపించాడు గొల్లప్రోలు శివారులోని ఓ కిలాడీ రైస్ మిల్లు యజమాని. తాటిపర్తి పుంత రోడ్డు పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా, కనీస అనుమతులు లేకుండా నిర్మించిన ఓ రైస్ మిల్లు వ్యవహారం ఇప్పుడు స్థానికంగా దావానలంలా రగులుతోంది. జనసేన నాయకుడినంటూ చెప్పుకుంటూ, రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని సదరు యజమాని చేసిన భూ ఆక్రమణలు, అక్రమ దందాలపై స్థానిక రైతులు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

**అనుమతులు లేవు.. దారి లేదు.. అయినా మిల్లు ఎలా లేచింది?**

గొల్లప్రోలు పట్టణ శివారు తాటిపర్తి పుంత రోడ్డు సమీపంలో వెలసిన ఈ రైస్ మిల్లుకు మున్సిపాలిటీ పరంగా ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లేవని తెలుస్తోంది. పోనీ, మిల్లుకు వెళ్ళడానికి సరైన రహదారి మార్గం అయినా ఉందా అంటే అదీ లేదు! కనీసం దారి లేదనే ప్రాథమిక విషయాన్ని కూడా పట్టించుకోకుండా, సంబంధిత శాఖల అధికారులు ఏ ప్రాతిపదికన ఈ మిల్లుకు పచ్చజెండా ఊపారు? ఏయే టేబుళ్ల కింద ఎంతెంత ముడుపులు చేతులు మారాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు గొల్లప్రోలు వ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. అధికారులను ప్రలోభపెట్టి, చట్టాలను అపహాస్యం చేస్తూ ఈ అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.రైస్ మిల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత అసలు రంగు బయటపడింది. మిల్లుకు భారీ వాహనాలు రావడానికి దారి లేకపోవడంతో, సదరు యజమాని తన రాజకీయ ప్రతాపాన్ని చూపించాడు. ఎంతో కీలకమైన, వేలాది ఎకరాలకు సాగునీరు అందించే 'ఏలేరు కాల్వ' గర్భాన్ని ఏకంగా రెండు మీటర్లకు పైగా ఆక్రమించేశాడు! కాల్వ గర్భంలో మట్టి పోసి, కాంక్రీట్ వేసి తన మిల్లు కోసం శాశ్వత రహదారిగా మార్చేసుకున్నాడు. తాటిపర్తి పుంత రోడ్డును, ప్రభుత్వ కాల్వను ఈ విధంగా పగటిపూటే పచ్చని రైతుల కళ్లెదుటే కబ్జా చేస్తుంటే, నీటిపారుదల శాఖ , అధికారులు గాఢనిద్రలో ఉన్నారా? లేక అక్రమార్కుడికి వత్తాసు పలుకుతున్నారా? అని రైతులు మండిపడుతున్నారు.దఈ భయంకర కబ్జా వల్ల భవిష్యత్తులో సాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. కాల్వ ముఖద్వారం కుంచించుకుపోవడంతో దిగువ ప్రాంతాలకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అటు వాహనదారుల రాకపోకలకు కూడా ఈ అక్రమ రహదారి పెద్ద నరకంగా మారనుంది. ప్రభుత్వ ఆస్తులను, కాల్వలను ఇలాగే వదిలేస్తే గొల్లప్రోలు ప్రాంతంలో వ్యవసాయం పూర్తిగా నాశనమవుతుందని స్థానికులు భయపడుతున్నారు.

**ఉన్నతాధికారులారా స్పందించండి.. అక్రమ కట్టడాలను కూల్చేయండి!**

చట్టం అందరికీ ఒకటే" అని చెప్పే ఉన్నతాధికారులు ఇప్పటికైనా ఏసీ రూముల నుంచి బయటకు వచ్చి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ ముసుగులో ప్రభుత్వ భూములను, కాల్వలను మింగేసిన సదరు అక్రమార్కుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి చేసిన ఆక్రమణలను తక్షణమే బుల్డోజర్లతో కూల్చివేసి ప్రభుత్వ భూములను కాపాడాలని గొల్లప్రోలు రైతాంగం మరియు ప్రజలు రణభేరి మోగిస్తున్నారు.

# గొల్లప్రోలులో బైక్ రేసర్ల హల్చల్

**: స్కూళ్ళు వదిలే సమయాల్లో విద్యార్థులకు,**
**పాదచారులకు తప్పని తిప్పలు!**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు, (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణంలో సాయంత్రం నాలుగు గంటలు అయిందంటే చాలు.. వాహనదారులు, పాదచారులు రోడ్డుపైకి రావాలంటేనే హడలిపోతున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు ముగిసే సమయంలో కొందరు యువకులు రోడ్లపై చేస్తున్న బైక్ స్టంట్లు, రేష్ డ్రైవింగ్ స్థానికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, స్కూల్ బస్సులు బయలుదేరే సమయాన్ని టార్గెట్ చేసుకుని కొందరు యువకులు క్రమశిక్షణ లేకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సైలెన్సర్లు మార్చి.. భీభత్సం సృష్టిస్తూ**

సాధారణ బైక్‌లను సైతం రీ-మోడలింగ్ చేసి, కంపెనీ సైలెన్సర్లను తొలగించి, విపరీతమైన శబ్దం వచ్చేలా మోడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకుంటున్నారు. సాయంత్రం వేళల్లో ఈ బైక్‌లపై రోడ్ల మీదకు వచ్చి జనం మధ్యలోంచి అతివేగంగా దూసుకెళ్తున్నారు. కర్ణకఠోరమైన ఆ శబ్దాల వల్ల రోడ్డుపై వెళ్లే చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.ప్రభుత్వ కాలేజీలు, ప్రైవేట్ స్కూళ్ల వద్ద బస్సులు కదిలే సమయంలో ఈ ఆకతాయిల హంగామా మరీ ఎక్కువగా ఉంటోంది. విద్యార్థినులను ఆకర్షించే నెపంతో





విపరీతమైన వేగంతో, ప్రమాదకరమైన మలుపులు తిరుగుతూ బైక్‌లు నడుపుతున్నారు. దీనివల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అటు విద్యాసంస్థల యాజమాన్యాలు, ఇటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లు దాటడానికి కూడా పాఠశాల పిల్లలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

ఈ ఆకతాయిల వేగానికి అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకముందే పోలీసులు, రవాణా శాఖ ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.ప్రజల స్కూళ్లు, కాలేజీలు వదిలే సమయాల్లో (సాయంత్రం 3:30 నుండి 5:00 వరకు) ప్రధాన కూడళ్లలో పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలనీ నిబంధనలు ఉల్లంఘించి రేష్ డ్రైవింగ్ చేసే వారిపై భారీ జరిమానాలు విధించాలని ధ్వని కాలుష్యానికి కారణమవుతున్న మోడిఫైడ్ సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని, బైక్‌లను సీజ్ చేయాలని మైనర్లు డ్రైవింగ్ చేస్తుంటే వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా ఉన్నతాధికారులు గొల్లప్రోలులో ప్రత్యేకంగా దృష్టి సారించి, ఈ బైక్ రేసర్ల ఆటకట్టించి, విద్యార్థులకు, ప్రజలకు రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నంద్యాల చెన్నై మధ్య రైలు అనుసంధానం చేయండి.

**లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




**నంద్యాల:ఆగస్టు=03 ప్రజాజ్యోతి** నంద్యాల - చెన్నై మధ్య రైలు ప్రయాణం అనుసంధానం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి భారత పార్లమెంట్ ద్వారా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కోరారు. నంద్యాల, మార్కాపురం ఆంధ్రప్రదేశ్ సమీప ప్రాంతాల మధ్య చెన్నైతో మెరుగైన రైలు అనుసంధానం కోరుతూ ప్రభుత్వానికి వినతులు అందాయా, అలా అయితే, దాని వివరాలు తెలుపాలని, చెన్నైని నంద్యాల, సమీప ప్రాంతాలతో కలిపే ప్రత్యక్ష రైలు సర్వీసును ప్రవేశపెట్టే సాధ్యాసాధ్యాలను భారత ప్రభుత్వం పరిశీలించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల ప్రాంతానికి, చెన్నైకి మధ్య రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి తీసుకున్న లేదా ప్రతిపాదించిన చర్యల వివరాలు తెలుపాలనీ, నంద్యాల, కడప, తిరుపతి మీదుగా చెన్నై రైలు ప్రయాణం అనుసంధానం మా ప్రాంత అభివృద్ధికి దోహదపడుతోందని, కలియుగ ప్రతక్ష ధైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు కూడా ఎంతో ఉపయోగం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ జవాబు.రైల్వేలు, సమాచార ప్రసార, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నుండి ప్రస్తుతం, నంద్యాల- మార్కాపూర్ రోడ్ స్టేషన్లు రెండూ 18 రైలు సర్వీసుల ద్వారా విజయవాడకు అనుసంధానించబడి ఉన్నాయని, అక్కడి నుండి 158 రైలు సర్వీసుల ద్వారా చెన్నైకి అనుసంధానించబడి ఉందని, నంద్యాల-మార్కాపూర్ రోడ్-విజయవాడ సెక్టార్, విజయవాడ-చెన్నై సెక్టార్లకు సేవలు అందిస్తున్న రైళ్ల జాబితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ సేవలకు నోచుకోని ముదిగేడు గ్రామ సచివాలయం




**కోవెలకుంట్ల:ఆగస్టు=03 ప్రజాజ్యోతి** గత నెల రోజులకు పైగా, సంజామల మండలం-ముదిగేడు గ్రామం సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీ అందుబాటులో లేరు? ఇంటి పన్ను దరఖాస్తు కోసం వస్తున్న ప్రజలకు పంచాయతీ సెక్రెటరీ లాగిన్ లేని కారణంగా ఆన్లైన్ రసీదు ఇవ్వలేకపోతున్నారు ఇంటి పన్నుకు తగిన అమౌంటు కట్టినా కూడా రసీదుకు నోచుకోని పరిస్థితి ఇన్చార్జిగా ఇంకా ఎవరూ రాలేదు, ఇంకొద్ది రోజులు వెయిట్ చేయండి అని చెప్తున్న సచివాలయ సిబ్బందీ గవర్నమెంట్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయగా కలెక్టరేట్ గారి వద్ద వినతిపత్రం అందజేయాలని సూచన పంచాయతీ సెక్రెటరీ అందుబాటులో లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు సంబంధిత అధికారులు ఎవరైనా ఉంటే , దయచేసి ఈ సమస్యకు వెంటనే పరిష్కారం చూపుతారు అని గ్రామప్రజలు అభ్యర్థిస్తున్నాము

## రాష్ట్ర వైఎస్సార్సీపీ ఆదేశాల మేరకు డియస్ సి అక్రమాలపై సమావేశం నిర్వహించిన కాటసాని రామిరెడ్డి




**బనగానపల్లె:ఆగస్టు=03 ప్రజాజ్యోతి** బనగానపల్లె వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నందు డియస్ సి అక్రమాల పై వైఎస్సార్సీపీ పార్టీ టౌన్ సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ధగా డియస్ సి అక్రమాలకు నిరసనగా విద్యాశాఖ మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేసిన.... బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ నెల 6,7,8,9 తేదీలలో నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ర్యాలీలు

**ఈ నెల 10 వ తేదీన కోవెలకుంట్ల మండల కేంద్రంలో భారీ ర్యాలీ**

ఈకార్యక్రంలో వైఎస్సార్సీపీ నాయకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి,గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, అత్తర్ జాహిద్ హుస్సేన్, బీవీ నాగార్జున రెడ్డి,సన్నల జనార్ధన్ రెడ్డి,అంబటి రవి రెడ్డి,జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,శ్రీనివాస నాయక్,ఈశ్వర్ నాయక్,దండు మధు, సురేష్ కుమార్,సుబ్బు తల్లం, గులంనాభిపేట రఘు రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,జస్వంత్ రెడ్డి, జిటి వెంకటరామిరెడ్డి,తోట బుచ్చిరెడ్డి,నీలి శ్రీనివాసులు,సూర కిషోర్,గోపవరం గోపాల్ రెడ్డి,కొత్తపేట రమణ,కైప ప్రతాప్ రెడ్డి,కైప మురళీమోహన్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,నందవరం తులసీశ్వర్ రెడ్డి,వెంకటాపురం శ్రీనివాస రెడ్డి,యాగంటిపల్లె శంకర్ రెడ్డి,యనకండ్ల శంకర్ రెడ్డి,సంజీవ్ గౌడ్,జోళపురం తిరుపాలు,పోలూరు కృష్ణ,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,టంగుటూరు సురేష్ కుమార్ రెడ్డి,మహానంది రెడ్డి,మీరపురం మనోహర్, సాదక్ ఈసారి రాము,గౌండా వలి, పలుకూరు బాలుడు,గౌండా కంబగిరి,తెలుగుపేట మద్దయ్య,గాజుల వలి,మీరెసెన్ అబ్బాస్, మెకానిక్ అబెద్, మూర్తుజ హుస్సేన్, చెర్వుపల్లి పుల్లయ్య,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# తల్లిపాలు బిడ్డకు అమృత సంజీవని

## తల్లిపాలు వారోత్సవాల్లో పాల్గొన్న ఇంచార్జి,సిడిపిఓ గుర్రమ్మ



**చెన్నూరు , ఆగస్టు, 3,**చెన్నూరు 10 వార్డు అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిడిపిఓ చెన్నూరు ఐసిడిఎస్ సూపర్వైజర్, గుర్రమ్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ గుర్రమ్మ తెలిపారు, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని బిడ్డ ఎదుగుదలకు అమృత సంజీవని వంటివని ఇంచార్జి సిడిపిఓ గురమ్మ పేర్కొన్నారు,బిడ్డ పుట్టిన అర్ధగంటలోపు తల్లికి వచ్చేటటువంటి ముర్రుపాలలో కొలెస్ట్రామ్ అనే పదార్థం ఉంటుందన్నారు, ఈ పాలు బిడ్డకు ఇవ్వడం వలన ప్రకృతి పరమైన మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా. కాబట్టి కాన్పు అయిన వెంటనే ప్రతి ఒక్క తల్లి కూడా బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు, బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఈ సమయంలో నీరు మరియు ఇతర ఏ రకమైన ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని వివరించారు,ఏడవ నెల నుండి అనుబంధ పోషకాహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడడం తోపాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని చెప్పారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లికి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్ల వంటి వ్యాధులు రాకుండా రక్షణ కలిగిస్తాయని తెలపడం అయినది గర్భవతులకు ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి సుబ్బరామయ్య మరియు హెల్త్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు తులసమ్మ, రాధా, పద్మావతి,గర్భవతులు బాలింతలు, కుటుంబ పెద్దలు హాజరు కావడం జరిగింది,

## ముర్రు పాలే బిడ్డకు మొదటి టికా



**బుట్టాయగూడెం ఆగస్టు 03(ప్రజాజ్యోతి):-** పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఇదే బిడ్డకు మొదటి టీకా అని సిడిపిఓ యు వి పద్మావతి సూచించారు. మండలంలోని తాడితోట అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నప్పటినుంచి పుట్టబోయే బిడ్డకు తనే పాలు ఇవ్వాలని మరి ఇతర ఏ ఆహార పదార్థాలు పాలు ఇవ్వరాదని నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు.పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఇదే బిడ్డకు మొదటి టీకా అని ఆమె తెలియజేశారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎఎన్ఎమ్ లు,ఆశా,అంగన్వాడి కార్యకర్త ఎం కనక, గర్భిణీలు, బాలింతలు,పిల్లలు హాజరైనారు.

## కళాశాలలు బంద్ గోడపత్రాలు విడుదల చేసిన ఏబీవీపీ నాయకులు



**గుంతకల్లు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** విద్యారంగ సమస్యల పైన ఆగస్టు 5వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల బంద్ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పిలుపు ఇవ్వడం జరిగింది. కళాశాలల బంద్ కు సంబంధించిన గోడ పత్రాలను సోమవారం పట్టణంలోని ఎస్ కె పి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏబీవీపీ అనంతపురం జిల్లా శివరాజ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం శివరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.6,800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డిగ్రీతో సహా అన్ని కోర్సుల పరీక్షల ను ఒక్కసారి పూర్తి చేయాలని,విశ్వవిద్యాలయాలకు యూనివర్సిటీ అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించాలి. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మౌలిక వసతులను పెంచాలి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా బందుకు పిలవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ముత్యానంద, ఉపాధ్యక్షులు జయరాం, సాయి, కార్యకర్తలు మసన్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నూతన డి2 ఏఈ గా చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరణ

**గుంతకల్లు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు విద్యుత్ శాఖ డి2 సెక్షన్ నందు పాత ఏ ఈ రఘు బదిలీ అయినారు ఆయన స్థానంలో నూతన డి2 సెక్షన్‌కు ఏఈ చంద్రశేఖర్ సోమవారం సెక్షన్ బాధ్యతలు స్వీకరించినారు. నూతన ఏఈకి విద్యుత్ శాఖ 327 యూనియన్ లీడర్ అయినా లక్ష్మీకాంత్ రెడ్డి, సిబ్బంది స్వాగతం పలుకారు. అనంతరం ఏఈ కి శాలువాలు పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు.



# మురుగునీటితో మాస్మాన్ దొడ్డి ప్రజలకు ఇక్కట్లు





## ఐదేళ్లుగా వెంటాడుతున్న సమస్య..

## వ్యాధుల భయంతో గ్రామస్తుల ఆందోళన

**ఎమ్మిగనూరు,ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని మాస్మాన్ దొడ్డి గ్రామంలోని బీసీ కాలనీ ప్రజలు మురుగునీరు, వర్షపు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదేళ్లుగా వర్షాలు కురిసిన ప్రతిసారీ కాలనీలోని రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో పరిసర ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పంచాయతీ సెక్రటరీ వివరణ:-లిఈ విషయంపై ప్రజా జ్యోతి దినపత్రిక పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా, గ్రామంలోని రోడ్లపై మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండడం వాస్తవమేనని తెలిపారు. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.శాశ్వత పరిష్కారం చూపాలి:- వర్షపు నీరు, మురుగునీరు రోడ్డుపై నిల్వ ఉండకుండా కల్వర్టు నిర్మించి నీటిని సక్రమంగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మధ్యాహ్న భోజన పథకంలో సెంట్రల్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలి

--ఎఐటియూసి డిమాండ్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**నంద్యాల:ఆగస్టు=03 ప్రజాజ్యోతి** డి ఇ ఓకార్యాలయం వద్ద జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులను హెచ్చరించిన

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య**

రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,మధ్యాహ్న భోజన కార్మికులకు 15000 కనీస వేతనం ఇవ్వాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని,మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రాడ్యుటి అమలు చేయాలని,రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సెంట్రల్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా డి ఇఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఎఐటియూసి? ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని మధ్యాహ్న భోజనం పథకం ఎడి చౌడేశ్వరి గారికి వినతి



పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి పి సుంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్, ఎఐవైయఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు,ఏఐటీయూసీ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.శ్రీనివాసులు, ధనుంజయ్, మధ్యాహ్న భోజన కార్మికులు గాయత్రి,రాణి, లక్ష్మీదేవి, పక్కిరమ్మ, మాబున్ని, రాజేశ్వరి,విష్ణు,వరలక్ష్మి, కంభగిరి,చంటి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన.

**పోడూరు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగస్టు 3.** పోడూరు మండలంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం పోడూరు శివారు నంబూరు వారి గరువు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ లు బాలింతలు పాల్గొన్న ఈ సమావేశంలో ఐ సి డి యస్ పోడూరు సెక్టార్ సూపర్వైజర్ ఎండి హసీనా మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేష్టమని అన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు పుట్టిన నాటినుంచి ఆరు నెలల వరకూ తల్లిపాలు పట్టించాలని అన్నారు. తల్లి పాలు పట్టడం వలన పిల్లలు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మంచి చురుకుదనం, తెలివితేటలతో పిల్లలు పెరుగుతారని అన్నారు. బిడ్డలకు తల్లి పాలు ఇవ్వటం వలన తల్లికి బిడ్డకి మధ్య అనుసంధానం బాగా పెరుగుతుందని



హసీనా అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చి అనుబంధ పోషకాహారం కూడా ఇవ్వాలని తల్లులకు వివరించారు. అంగన్వాడి కార్యకర్త కే రాజ్యలక్ష్మి ఏఎన్ఎం జయంతి ఆశా కార్యకర్త విజయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం నంబూరు వారి గురువు ప్రధాన వీధులలో అవగాహన ర్యాలీ జరిపారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమ

కోతులగుట్ట సీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక అవగాహన

పుట్టిన గంటలోపు ముర్రిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచన

డబ్బా పాలు, ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి



**కూనవరం ఆగస్టు 3, ప్రజా జ్యోతి** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల (ఆగస్టు 1 నుంచి 7 వరకు) సందర్భంగా సోమవారం కోతులగుట్ట సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో ప్రాజెక్టు డైరెక్టర్ కె. ఉమ గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలు, ముఖ్యంగా ముర్రిపాలు తప్పనిసరిగా పట్టించాలని సూచించారు. ముర్రిపాలలో శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే పోషకాలు అధికంగా ఉంటాయని వివరించారు.పసికందులకు మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, డబ్బా పాలు లేదా బయట తయారయ్యే ఇతర ఆహార పదార్థాలను ఇవ్వకూడదని సూచించారు. తల్లిపాలు శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి పెంపుకు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు




## శ్రీశైలం: ప్రోటోకాల్ దర్శన విధానాల్లో మార్పులు




**నంద్యాల శ్రీశైలం:ఆగస్టు=03ప్రజాజ్యోతి** సామాన్య భక్తుల సౌకర్యార్థం ప్రోటోకాల్ దర్శనాల్లో మార్పులు శని, ఆది, సోమవారాల్లో ఉదయం, మధ్యాహ్నం స్పర్శ దర్శనం ఉండదు రాత్రివేళ స్పర్శ దర్శనం మిగిలిన రోజుల్లో యధావిధిగా 3 పుటలు స్పర్శ దర్శనాలు.సిఫార్సు లేఖల అధికారిక లెటర్ హెడ్లను రెండు రోజుల ముందుగా దేవస్థానానికి పంపాలని ఈఓ తెలియజెశారు


## పార్టీ బలోపేతం కోసం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం



**నంద్యాల:ఆగస్టు=03 ప్రజాజ్యోతి ఎ పి :** జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ బలోపేతంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇకపై పార్టీ పదవులు, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ ఇన్చార్జ్లు, జిల్లా అధ్యక్షులు, అధికార ప్రతినిధుల ఎంపికలో మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల నేపథ్యంలో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ప్రవాహ

జూరాల నుండి శ్రీశైలానికి 1,60,537 క్యూసెక్కుల వరద



**నంద్యాల శ్రీశైలం :ఆగస్టు=03 ప్రజాజ్యోతి** శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రస్తుత నీటిమట్టం 852.60 అడుగులు శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టిఎంసిలు, ప్రస్తుత నీటి నిల్వ 85.93 టీఎంసీలు

# గన్నవరంలో ఉచిత వైద్య శిబిరాలు


కాపుగొంపల్లి కాలనీ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేస్తున్న సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు



గన్నవరం మెయిన్ రోడ్డు వద్ద ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న ప్రత్యేక అధికారి అహ్మాద్ షరీఫ్


గన్నవరం మెయిన్ రోడ్డు వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం


గన్నవరం గ్రామంలో ఇంటి పరిసరాలను పరిశీలిస్తూ పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

### కాపుగొంపల్లి, కృష్ణవరంలో 76 మందికి చికిత్స
### గన్నవరం పంచాయతీ పరిధిలో విస్తృతంగా పారిశుధ్య పనులు
### పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన
### వరద ముంపు ప్రాంతాల్లో 'ప్రత్యేకాధికారి' పర్యటన

**ఎటపాక, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలోని గన్నవరం సబ్‌సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం కాపుగొంపల్లి, కృష్ణవరం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను డాక్టర్ విశ్వచైతన్య స్వయంగా పరిశీలించి, రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వచైతన్య మాట్లాడుతూ.. మారుమూల గ్రామ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని తెలిపారు. శిబిరంలో మొత్తం 76 మంది రోగులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు వైద్య శిబిరం అనంతరం ఆయన సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, వ్యక్తిగత పరిశుభ్రత, తలస్నానం (హెడ్‌వాష్) ప్రాముఖ్యత మరియు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పి. చిన్ని, శ్యామల, హెచ్‌ఏ (ఎం) తిరుపతిరావు, ఎంఎల్‌హెచ్‌పీ రూప, హెచ్‌ఈఓ శ్రీనివాసమూర్తి తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**వరద ముంపు ప్రాంతాల్లో 'ప్రత్యేకాధికారి' పర్యటన**

ఎటపాక మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంతాలను జిల్లా ప్రత్యేక అధికారి అహ్మాద్ షరీఫ్ ఆదివారం పరిశీలించారు. జిల్లా కేంద్రం నుండి వచ్చిన ఆయన ముంపుకు గురైన పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సచివాలయాలను సందర్శించి రికార్డులను, అందుతున్న సహాయక చర్యలను తనిఖీ చేశారు. వరద బాధితుల సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, ఇన్ ఛార్జ్ సెక్రెటరీ సోడి హరిప్రసాద్ బాబు, వీఆర్వో పుష్పవతి, వెటర్నరీ అధికారి వెంకన్న బాబు, డిజిటల్ అసిస్టెంట్ అనిల్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరావు, పారిశుధ్య కార్మికులు పి. దుర్గాప్రసాద్, ఏ. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**గన్నవరం పంచాయతీలో బ్లీచింగ్ పిచికారీ**

గన్నవరం పంచాయతీ ప్రత్యేక అధికారిణి బి. నాగమణి ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది సోమవారం గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా పంచాయతీ పరిధిలోని గన్నవరం, కాపుగొంపల్లి, మెయిన్ రోడ్డుతో పాటు వివిధ కాలనీలలో రోడ్లకు ఇరువైపులా, మురికి కాలువలు మరియు నీరు నిలిచి ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లి వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించాలని కలెక్టర్‌కు మర్రిగూడెం గ్రామస్తుల వినతి

### గోదావరి వరదలతో ప్రతి ఏడాది తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నామని ఆవేదన
### 2022 నోటిఫికేషన్ ఆధారంగా పునరావాస ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి



**కూనవరం ఆగస్టు 3, ప్రజా జ్యోతి మర్రిగూడెం:** పోలవరం జిల్లా కూనవరం మండలంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్‌ను మర్రిగూడెం గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో తమ భూములకు పరిహారం అందిందని తెలిపారు. అలాగే 2022లో తమ గ్రామానికి నోటిఫికేషన్ విడుదలైనందున, తమకు ఆర్ అండ్ ఆర్ (పునరావాస పునర్నిర్మాణ) ప్యాకేజీ మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో చిలకం లక్ష్మణరావు, శ్రీమంతుల సతీష్, దారా ముత్తయ్య, కుకునూరు జగ్గయ్య, ఆత్మకూరి ఆదిలక్ష్మి, వాడపల్లి వీరాస్వామి, దారా సుజాతతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం


### టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ సుబాన్
### హోళగుంద మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**హోళగుంద, ఆగస్టు 3, ప్రజా జ్యోతి న్యూస్ –** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధితోపాటు ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కర్నూలు జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, కూటమి పార్టీల నాయకులు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో జోరుగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా మారుమూల మండలమైన హోళగుంద మండల కేంద్రంలోని అన్ని ప్రధాన రహదారులలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలతో పాటు ప్రయాణికులు కూటమి పాలనను, టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి నాయకత్వంపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారన్నారు. భవిష్యత్తులో కూడా టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుని ఇంటికి చేరేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు వలి బాషా,తాహెర్, బషీర్, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యావ్యవస్థపై నమ్మకానికి నిదర్శనం

### : ప్రభుత్వ కళాశాలలో కుమార్తెను చేర్పించిన పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి
### కార్పొరేట్ చదువులకు స్వస్తి.. ప్రభుత్వ కళాశాలకే జైకూతురిని స్వయంగా తీసుకొచ్చి అడ్మిషన్ చేయించిన న్యాయమూర్తి
### డాక్టర్ ఎం. బాబు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన జడ్జి నిర్ణయం




**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ విద్యాసంస్థలు అంటే కేవలం పేదవారికే పరిమితం అనే అపోహను పటాపంచలు చేస్తూ, సమాజంలో ఉన్నత హోదాలో ఉన్న ఒక న్యాయమూర్తి తీసుకున్న నిర్ణయం ఇప్పుడు కాకినాడ జిల్లా వ్యాప్తంగా పెను సంచలనంగా, అందరికీ ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని విపరీతంగా పెంచే ఒక అరుదైన, అభినందనీయ సంఘటన పిఠాపురం నియోజకవర్గంలో చోటుచేసుకుంది. పిఠాపురం సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి డాక్టర్ ఎం. బాబు తన కుమార్తె హదసను స్థానిక బాదం మాధవరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తనకు ఉన్న అపారమైన నమ్మకాన్ని చాటుకున్నారు.

**ప్రిన్సిపాల్ సైతం ఆశ్చర్యపోయేలా**

సోమవారం ఉదయం న్యాయమూర్తి డాక్టర్ ఎం. బాబు సాధారణ తండ్రిలా తన కుమార్తెను వెంటబెట్టుకుని పిఠాపురంలోని ప్రభుత్వ కళాశాలకు వచ్చారు. కోర్టు జడ్జి అకస్మాత్తుగా కళాశాల ప్రాంగణంలోకి రావడంతో ప్రిన్సిపాల్ శ్యాంబాబు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. జడ్జి ఏదైనా తనిఖీ కోసం వచ్చారేమో అని అందరూ అనుకుంటుండగా, ఆయన నవ్వుతూ.. "మా పాపకు మీ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ కావాలి సార్" అని ప్రిన్సిపాల్‌ను కోరారు. ఈ మాట వినగానే ప్రిన్సిపాల్‌తో పాటు అక్కడున్న సిబ్బంది ఒక్క క్షణం అవాక్కయ్యారు. అనంతరం జడ్జి కుమార్తె హదసకు బైపీసీ మొదటి సంవత్సరంలో కళాశాల నిబంధనల ప్రకారం ప్రవేశం కల్పించారు. ఏ విధమైన హంగూ ఆర్భాటాలు లేకుండా, ఒక సామాన్యుడిలా లైన్‌లో నిలబడి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయడం విశేషం. ఆర్థికంగా, సామాజికంగా అత్యున్నత హోదాలో ఉన్న న్యాయమూర్తి తలచుకుంటే, దేశంలో లేదా రాష్ట్రంలోనే పేరుగాంచిన ఏ కార్పొరేట్ విద్యాసంస్థలోనైనా లక్షల రూపాయల ఫీజులు చెల్లించి తన కుమార్తెను చదివించగలరు. కార్పొరేట్ కళాశాలల్లో లభించే ఏసీ గదులు, ప్రత్యేక సదుపాయాల కంటే.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే చదువే మిన్న అని ఆయన నిరూపించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల నైపుణ్యంపై, ప్రభుత్వ విద్యా విధానంపై నమ్మకంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. న్యాయమూర్తి తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయంపై పిఠాపురం పరిసర ప్రాంతాల్లోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ప్రశంసల జల్లు కురుస్తోంది. ఈ సంఘటన సాధారణ ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న చిన్నచూపును తొలగించి, వారిలో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కాపు సామాజిక యువనేత ఉల్లి పెద్ద గుర్రప్పకు వైసీపీ సోషల్ మీడియా బాధ్యతలు

### పార్టీకి ప్రధాన ఆయుధంగా సోషల్ మీడియ
### కాపు యువనేత ఉల్లి పెద్ద గుర్రప్ప.




**నంద్యాల (శిరివెళ్ల):ఆగస్టు=03 ప్రజాజ్యోతి శిరివెళ్ల :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సోషల్ మీడియా రంగంలో విశేష అనుభవం ఉన్నటువంటి నవతరం యువనేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న డిజిటల్ రంగంలో ఏమాత్రం వెనుకడుగు వేయని ఉల్లిపెద్ద గుర్రప్పకు పార్టీ అధిష్టానం సోషల్ మీడియా బాధ్యతను అప్పగించింది. ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో శిరివెళ్ల టౌన్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉల్లి పెద్ద గుర్రప్ప మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి గారి సూచనల మేరకు పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదిక ద్వారా విశ్వవ్యాపితం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఉల్లి పెద్ద గుర్రప్ప తెలియజేశారు. సుమారు పది సంవత్సరాలుగా జర్నలిస్టుగా సోషల్ మీడియా అనుభవం ఉన్న కాపు యువనేత గుర్రప్ప నేడు వైసీపీ సోషల్ మీడియ బాధ్యతలు చేపట్టడంతో ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు పార్టీ వర్గాలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా కొందరు పరోక్షంగా ఫోన్ ద్వారా మరికొందరు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శిరివెళ్ల మండల కేంద్రానికి చెందిన ఉల్లి పెద్ద గుర్రప్ప సోషల్ మీడియా వింగ్ సెక్రటరీగా పార్టీ అధిష్టానం నియమించడం పట్ల స్థానికుల్లో మరియు పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం కావడం గమనార్హం. సోషల్ మీడియా అనుభవం ఉన్న వ్యక్తికి సరైన పోస్టింగ్ ఇచ్చి పార్టీ అధిష్టానం సముచిత న్యాయం చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఈనాడు పాత్రికేయులు శ్రీనివాసరావుకు మాతృవియోగం

### పరామర్శించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు
### రమణమ్మకు ఘనంగా తుది నివాళులు
### కుటుంబాన్ని ఓదార్చిన నాయకులు

**ఎటపాక, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** ప్రముఖ ఈనాడు దినపత్రిక ఎటపాక మండల పాత్రికేయులు ములకలపల్లి శ్రీనివాసరావు మాతృమూర్తి రమణమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. రమణమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు గన్నేరుకొయ్యపాడులోని ఆమె నివాసానికి చేరుకుని, రమణమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి అశ్రునివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర సానుభూతి తెలిపారు. వారికి కొండంత మనోధైర్యాన్ని కల్పిస్తూ, రమణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నివాళులర్పించిన వారిలో గౌరీదేవిపేట మాజీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, నాయకులు అమరవరపు రాము, బొమ్మగాని శ్రీనివాసరావు, మడకం నరసింహారావు, చంద్రు రాజా, మల్లెల లక్ష్మణరావు, ముక్కెర భద్రరావు, గడ్డం నవీన్, ప్రవీణ్ తదితరులతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.


మాతృమూర్తి రమణమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వరరావు, నాయకులు

# పిఠాపురం 'పాడా' కార్యాలయంలో ఘనంగా పీజీఆర్ఎస్: 30 అర్జీల స్వీకరణ

**సమస్యల సత్వర పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలిఅధికారులకు 'పాడా' ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఎన్. శివరాంప్రసాద్ ఆదేశం**

**ఫిర్యాదుల స్థితి కోసం '1100' హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి**




**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం పిఠాపురంలో సోమవారం విజయవంతంగా జరిగింది. స్థానిక పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సామాజిక, వ్యక్తిగత సమస్యలపై పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఎన్. శివరాంప్రసాద్ స్వయంగా బాధితుల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. ఈ సోమవారం నాటి విచారణలో ప్రజల ను ండి మొత్తం 30 అర్జీలు అందినట్లు అధికారులు వెల్లడించారు.

**శాఖల వారీగా అందిన అర్జీల వివరాలు:**

ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన 30 అర్జీలను పరిశీలిస్తే, భూమి మరియు రెవెన్యూ వ్యవహారాలపైనే ప్రజలు ఎక్కువ ఫిర్యాదులు చేశారు. వివిధ శాఖలకు సంబంధించి అందిన వినతుల వివరాలు

**రెవెన్యూ శాఖ:** 10 అర్జీలు (భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, సరిహద్దు సమస్యలు)

**పంచాయతీరాజ్ శాఖ:** 06 అర్జీలు (గ్రామీణ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల సమస్యలు)

**మున్సిపాలిటీ విభాగం:**

04 అర్జీలు (పట్టణ పరిధిలోని పారిశుధ్యం, తాగునీరు, ఆక్రమణలు)ఇరిగేషన్

**జలవనరుల శాఖ:** 04 అర్జీలు (కాలువల పూడికతీత, సాగునీటి సరఫరా)

**ఇతర శాఖలు:** 06 అర్జీలు (వివిధ సంక్షేమ పథకాలు, ఇతర పౌర సేవలు) ఉన్నాయి.

సందర్భంగా పాడా పీడీ డా. ఎన్. శివరాంప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో పీజీఆర్ఎస్ వేదికకు వస్తుంటారని, వారి నమ్మకాన్ని అధికారులు నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అందిన ప్రతి ఒక్క అర్జీని ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా, క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన, నాణ్యమైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అర్జీదారులు తమ ఫిర్యాదులకు సంబంధించిన తాజా సమాచారాన్ని సులభంగా తెలుసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని శివరాంప్రసాద్ గుర్తుచేశారు. ప్రజలు తమ ఫిర్యాదు నమోదు వివరాలు, దాని ప్రస్తుత స్థితి ఏ దశలో ఉందో తెలుసుకోవడానికి నేరుగా 1100 (వన్ వన్ జీరో జీరో) హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు. ఈ విధానం వల్ల పాలనలో పారదర్శకత పెరుగుతుందని, ప్రజలు పదే పదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమం లో పిఠాపురం డివిజన్ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండలాల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓ లు), రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లగూడెం గ్రామస్తులను నిరాశ పరిసిన జిల్లా కలెక్టర్

**తమ సమస్యలు చెప్పుకుందామని సా"5 గంటల వరకు ఎదురుచూసిన గ్రామస్తులు.....**

**ఆదివాసి గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంలో అధికారుల మొండి చెయ్యి.**





**కూనవరం,ఆగష్టు 03, ప్రజా జ్యోతి** ముంపు మండలాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కూనవరం మండలం లోని తాళ్ల గూడెం గ్రామ ప్రజల ఆశలను ఒక్కసారిగా నిరుత్సాహానికి గురి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎంతో ఓపికగా తాళ్ల గూడెం గ్రామస్తులు అందరూ ఎదురుచూసి కలెక్టర్ రాకను అదృష్టంగా భావించిన గ్రామ ప్రజలు కలెక్టర్ రాకపోవడంతో ఆవేశంతో సమావేశ స్థలం నుండి వెనుతిరిగి వెళ్లిపోవడం జరిగింది. ఎంతో కాలము నుండి పేరుకుపోయిన ఆ యొక్క గ్రామ సమస్యలు మరియు పోలవరం పరిహార విషయం, పునరావాసం, భూమి సమస్యలపై మరియు వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారం అందించలేదు. కూనవరం మండలంలోని ముంపుకు గురయ్యే గ్రామాలలో మొదటి గ్రామం తాళ్ల గూడెం ఉంది. 2008లో ఈ యొక్క గ్రామానికి భూమికి పరిహారం లక్ష 15 వేలు చెల్లించి ఉన్నారు. అప్పటినుండి ఈ గ్రామాన్ని అధికారులు మర్చిపోయి ఇంతవరకు అధికారులు ఎవరూ సందర్శించ లేదు. ఇప్పుడు వచ్చిన వరదల సమయములో అర్బలాలు గాని, దోమతెరలు గానీ ఎలాంటి సహాయ సహకా రాలు అందించకపోవడం వలన అధికారులపై నమ్మకం పోయింది. ముంపు ఆదివాసులపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఎంత ఉన్నది తేటలమైంది. అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో గ్రామ పెద్దలు పటేల్ పూజారి, బొగ్గ నాగిరెడ్డి, జెట్టి కన్నారావు కాకా మహేష్, తాటి బాలకృష్ణ, బొగ్గ కిష్టయ్య, జెట్టి నాంచారమ్మ, సోడి బజారమ్మ, జెట్టి వెంకటేశ్వర్లు, సోడే మధుసూదన్ రావు, బంగారు రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సున్నం రాజయ్య సేవలు అద్భుతం..!









**రాజయ్య లేని లోటు ఎవ్వరూ తీర్చలేరు..**

**6వవర్ధంతి..**

**ఘన నివాళ్ళు!..**

**సి.పి.ఎం,పార్టీ నాయకులు..!**

**వి.ఆర్.పురం,ఆగస్టు 3(ప్రజాజ్యోతి ప్రతినిధి)**అలుపెరుగని నాయకులు, నిజాయితీకి నిలువెత్తు, స్వరూపం,మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో,తనదైన ముద్ర ఉన్న,సున్నం రాజయ్య, అమరుడైనా ప్రజల హృదయాల్లో ఉన్నారని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాల్సిన భాధ్యత మనపై ఉందని,సి.పి.ఎం,పార్టీ,మండల నాయకులు పులి సంతోష్ కుమార్,స్పష్టంచేశారు. సోమవారం, మండలంలోని సున్న వారిగూడెంలో మాజీ శాసన సభ్యులు, సి.పి.ఎం, సీనియర్ నాయకుడు అమరజీవి సున్నం రాజయ్య 6వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సున్న వారి గూడెంలోని స్తూపం వద్దమండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,అధ్యక్షతన వర్ధంతిసభ జరిగింది.కార్యక్రమం ప్రారంభంలో సున్నం రాజయ్య చిత్రపటానికి సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు,పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎం.పి.పి కారం లక్ష్మి,పార్టీ జెండానుఆవిష్కరించారు.అలుపెరగని ప్రజాపోరాట యోధుడు సున్నం రాజయ్య,ఈవర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య,హాజరై మాట్లాతూ, సున్నం రాజయ్యశాసనసభ్యుడిగా మూడు పర్యాయాలు ప్రజలకు సేవచేశారని కొనియాడారు. ఆయనతనపదవీ కాలంలో గిరిజన,గిరిజనేతర ప్రజల భూమి హక్కుల కోసం, పోడు భూముల సమస్యల పై, ప్రజాసమస్యల పరిష్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తుచేసుకున్నారు. "నేడుఏజెన్సీ ప్రాంతాల్లో మనం చూస్తున్న అభివృద్ధి, రహదారులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆశ్రమ పాఠశాలు, ఇతర మౌలిక వసతులు సున్నం రాజయ్య,చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితమే.ఆయన చేసిన నిష్కల్మషమైన ప్రజా సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన అన్నారు.రాజయ్య, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనంఆయనకు ఇచ్చేని జమైన నివాళ్లని, అన్నారు.??పోలవరం ప్రాజెక్టు వల్ల ఇళ్లు,,భూములు కోల్పోతున్న నిర్వాసితుల తరఫున నిలబడి, వారికి సరైన పరిహారం అందేలా సున్నం రాజయ్య అలుపెరుగని పోరాటాలు చేశారని నాయకులు కొనియాడారు. చివరి శ్వాసవరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజాసమస్యలపైనే ఆయన పోరాటం సాగించారని తెలిపారు.??సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ,ఆదివాసీల హక్కులకై రాజయ్య నిరంతరం కృషి చేశారన్నారు.గతంలో యు.పి.ఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చర్చలుజరిపి, అటవీ హక్కుల చట్టాన్ని సాధించడం లో సున్నం రాజయ్య మీడియం బాబూరావు,పాత్ర ఎంతో కీలకమైనదని గుర్తుచేశారు. సున్నం రాజయ్య ఆశయసాధన కోసం ప్రతిఒక్క సి.పి.ఎం, కార్యకర్త పునరంకితం కావాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, కాక అర్జున్,దొరబాబు,బొరయ్య మడకం నాగమణి,చినమటపల్లి ఎం.పీ.టీ.సీ,పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, పంకు సత్తిబాబు,ఇర్ప అజయ్, పులి బోజ్జి,తోడం రాజు,కారం సత్తిబాబు,తుర్రం బాబురావు జల్లిసత్యనారాయణ,సర్పంచులు ఎం.పీ.టీ.సీ,పార్టీ కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## ఈగల్ పల్లెబాట: మాదకద్రవ్యాలపై ఉపాధి హామీ కార్మికులకు అవగాహన




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** మాదకద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఈగల్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో సోమవారం "ఈగల్ పల్లెబాట" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం కార్మికులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ సిబ్బంది మాట్లాడుతూ.. యువత గంజాయి, మత్తు పదార్థాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, వారికి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు గానీ, లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది సూర్య చక్ర, ధర్మ తేజ మరియు ఏపీఓ బెజవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**పవిత్ర సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**అన్నప్రసాద వితరణ చేసిన లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌రావు దంపతులు**



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న దాతలు లక్ష్మణ్‌రావు – లీలమణి, శ్రీనివాస్‌రావు – సత్యవేణి దంపతులు మరియు ఆలయ కమిటీ సభ్యులు.

**ఎటపాక, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):**పవిత్ర శ్రావణ సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు గొట్టుపుల్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిపాక గ్రామానికి చెందిన లక్ష్మణ్‌రావు--లీలమణి దంపతులు, శ్రీనివాస్‌రావు--సత్యవేణి దంపతులు అన్నప్రసాద వితరణకు సహకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులు, దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆధ్యాత్మిక సేవాభావంతో అన్నదానానికి ముందుకు వచ్చిన దాతలను కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావులతో పాటు స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పి.ఎం.డి.ఎస్ తో రైతులకు ప్రయోజనకరం

**- పశుగ్రాస పెంపకం , పి. ఎం.డి.ఎస్ సాగుపై రైతులకు శిక్షణ**

**- ఎల్.నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల్లో పశుగ్రాస సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం**




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య శాఖ ( ఆత్మ ) 2026 - 27 ఖరీఫ్ సీజన్ కార్యక్రమాల సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఏ . డి పొందూరు సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి రఘునాథ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతులకు పశుగ్రాస పంటల ప్రాముఖ్యత పశువుల ఆరోగ్యం పై పశుగ్రాసం ప్రభావం సమతుల్య మేత వంటి అంశాలపై అవగాహన కల్పించారు ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు ఎల్.నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కూడా పశుగ్రాసాన్ని విజయవంతంగా సాగు చేసే పి.ఎం.డి.ఎస్ విధానాన్ని వివరించారు. అలాగే విత్తన గుళికలు తయారీ విధానం వాటి ప్రయోజనాలను రైతులకు ప్రదర్శించి వివరించారు. శిక్షణ అనంతరం ప్రకృతి వ్యవసాయ నిపుణుడు ఎరుబోతు భాస్కర రావు నిర్వహిస్తున్న పి.ఎం.డి.ఎస్ పశుగ్రాస క్షేత్రాన్ని రైతులు సందర్శించి అక్కడ అమలు చేస్తున్న సాగు విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా జి సిగడాం మండల పశువైద్యాధికారి డాక్టర్ సుమన్ , పొందూరు మండల పశు వైద్య అధికారి డాక్టర్ హేమంత్ టిడి వలస వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ వెంకట్రావు పాల్గొని రైతులకు సాంకేతిక సూచనలు అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన సుమారు 35 మంది రైతులు కార్యక్రమంలో పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.

## భద్రాచలం నుండి వెలేరుపాడుకు శ్రీరామ హృదయ కలశం

**అపర్ణాంబా సమేత గౌతమేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు**



**వెలేరుపాడు : ఆగస్టు 03 వెలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామివారి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నుండి శ్రీ చిన్న జీయర్ స్వామి మఠం ఆధ్వర్యంలో పవిత్ర శ్రీరామ హృదయ కలశం వెలేరుపాడుకు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా భూదేవిపేట గ్రామంలోని శ్రీ అపర్ణాంబా సమేత గౌతమేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ హృదయ కలశ పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విశ్వ చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న నూతన ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణం నిరాటంకంగా పూర్తికావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చిన్న జీయర్ స్వామివారి శిష్యులు పుల్లారెడ్డి , సమర సతా ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరిముక్తేశ్వరరావు వాసిరెడ్డి జగన్  ఆలయ నిర్మాణ సంకల్పకర్త తుమ్మూరి నాగమణి, డాక్టర్ నాగేంద్ర తో పాటు అధిక సంఖ్యలో మహిళా భక్తులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే విశ్వ చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. భక్తులందరూ శ్రీరామ నామస్మరణ తో ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## కేజీబీవీ అట్లూరు విద్యార్థినులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన మంచూరు



**బద్వేలు స్టాప్ రిపోర్టర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినులకు బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి తన స్వంత నిధులతో క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తుండడం అభినందనీయమన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఇరవై మూడు రకాల క్రీడల్లో విద్యాలయ విద్యార్థినులు రాణించడం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. “షైన్ స్టార్ అవార్డులు”, “తల్లికి వందనం” వంటి పథకాల ద్వారా విద్యార్థినులకు మంచి ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు. కేజీబీవీ అట్లూరులో ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినులకు పదివేల రూపాయల ప్రత్యేక ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమం అనంతరం సూర్యనారాయణ రెడ్డి విద్యార్థినులతో కలిసి సాఫ్ట్‌బాల్ ఆటలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ జిల్లా అధికారి, ఎంపీడీవో, ఎంఈఓలు, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశాలు కాదు క్షేత్ర స్థాయిలో పర్యటించండి



**కూనవరం : ఆగస్టు 3 ప్రజా జ్యోతి** గోదావరి వరదలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి వరద బాధితులకి న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య అన్నారు.ఇటీవల వచ్చిన వరదలకు మండలంలోని శబరి కొత్త గూడెం గ్రామంలో పర్యటించారు.. ఈ సందర్భంగా వరదబాధితులు వారితో మాట్లాడుతూ  వరదలు వచ్చి గ్రామంలోని ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఏ ఒక్కరూ గ్రామంలోకి రాలేదని అన్నారు.సమాచారం కూడా ఇవ్వలేదని అన్నారు.రాత్రికి రాత్రి వరద రావడంతో ఇబ్బంది పడ్డామని అన్నారు. ముందస్తు చర్యలు తీస్కుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.కనీసం సామాన్లు మోసుకొని పోకుండా ఇళ్ళు వదిలి వెళ్ళామని వాపోయారు.గ్రామంలో 120 కుటుంబాలు ఉన్నాయని వారికి ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని అన్నారు. అనంతరం వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయం లో వినతిపత్రం అందించామని అన్నారు. దానికి వారు బదులు ఇస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం న్యాయం చేస్తున్నామని అన్నారు. కాని ఇక్కడ క్షేత్ర స్థాయిలో న్యాయం జరగడం లేదని అన్నారు.అలాగే వరద బాధితులకు 10 వేల రూపాయల తక్షణ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేసారు.3 నెలలకు సరిపడ రేషన్ బియ్యం ఇవ్వాలని అన్నారు.14 రకాల సరుకులు ఇవ్వాలని అన్నారు. కొవ్వొత్తులు, టార్పాలిన్ బరకాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. పిల్లలకి పాలు బిస్కెట్ ప్యాకేట్ ఇవ్వాలని ఇదే వరదలు ఇలాగే వస్తాయని ముందస్తు చర్యలు ఇకనుండి పటిష్టం గా ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, నాగమణి, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, ఎంపీటీసీ అమ్మాజి,జయసుధ, తమ్మయ్య, పాయం సత్యనారాయణ, తాళ్లూరి శ్రీనివాసరావు, కొండా ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలి

**– ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ పిలుపు**



**బద్వేలు స్టాప్ రిపోర్టర్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆగస్టు 5న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్‌ను విద్యార్థులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ పిలుపునిచ్చారు. సోమవారం బద్వేలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి బంద్‌కు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. బద్వేలు నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు బంద్‌కు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.6,800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డిగ్రీతో సహా అన్ని కోర్సుల ప్రవేశాలను తక్షణమే పూర్తి చేసి అన్ని విశ్వవిద్యాలయాలకు ఉమ్మడి అకడమిక్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు పక్కా భవనాలు నిర్మించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ప్రభుత్వ పరీక్షల అక్రమాల నిరోధక సవరణ బిల్లు 2026ను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో ‘ఏ’ కేటగిరీ విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేసే విధానాన్ని అరికట్టాలని, జీవో నం.77ను రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులో ఉంచాలని, ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం తలపెట్టిన ఈ బంద్‌లో కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని అభిలాష్ కోరారు. ఈ కార్యక్రమంలో చంద్ర, హర్షవర్ధన్, రూప, కార్తీక్, హర్ష తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు






**ఎమ్మిగనూరు, అగస్ట్ 03(ప్రజా జ్యోతి ):** మండలంలోని దేవిబెట్ట మరియు చెన్నాపురం గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), బనవాసి ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల శాస్త్రవేత్త . కె. సతీష్ బాబు, మాట్లాడుతూ, రానున్న ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎల్‌నినో ప్రభావం మరింత బలపడే అవకాశం ఉందని, దీనివల్ల వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం హిందూ మహాసముద్ర ద్విధ్రువం (ఇండియన్ ఓసెనం డిపోలే – ఇడ్) తటస్థ (న్యూట్రల్ ) స్థితిలో ఉన్నప్పటికీ, ఎల్‌నినో ప్రభావం 2026 డిసెంబర్ వరకు కొనసాగవచ్చని వివరించారు.తక్కువ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయంగా సజ్జ, కొర్ర, స్వల్పకాలిక కంది వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే నల్ల నేలల్లో ఆముదం, ఎర్ర నేలల్లో ఆముదం, సజ్జ, కొర్ర మరియు స్వల్పకాలిక కంది సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. అనంతరం రైతుల పొలాలను సందర్శించి పంటలను పరిశీలించగా, జాసిడ్స్, తెల్లదోమ మరియు తామర పురుగు (త్రిప్స్ ) ఉధృతి కనిపించింది. వీటి సమగ్ర నివారణ కోసం ఎకరానికి 10 పసుపు రంగు స్టిక్కీ ట్రాప్స్ మరియు 10 నీలం రంగు స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన పంట సంరక్షణ చర్యలను రైతులకు వివరించి, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను పాటించాలని కోరారు. రైతులు వాతావరణ సూచనలను నిరంతరం గమనిస్తూ, కేవీకే మరియు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల యాజమాన్యాన్ని చేపట్టాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# జిల్లాకలెక్టర్ హామీ ఇచ్చినా సహాయం శూన్యం..!

**వరద బాధితులకు నిత్యవసరాలు కూరగాయలు అందని వైనం..!**

**వ్యవసాయకార్మిక,రైతు సంఘాల రాష్ట్ర నాయకులతో వరద బాధితుల ఆవేదన..!**

**సి.పి.ఎం,పార్టీ రాష్ట్ర నాయకులు..!**






వి ఆర్ పురం,ఆగస్టు 3(ప్రజాజ్యోతి ప్రతినిధి)కలెక్టర్ హామీ ఇచ్చినా సహాకారం శూన్యంమని,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు,వి వెంకటేశ్వర్లు,తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం, మండలంలోని,వరదలవలన ముంపుకు గురైన చింతరేగుపల్లి గ్రామానికి నాటు పడవపైవెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా కలెక్టర్ కూరగాయలు, పంపిస్తామని, చెప్పారని ఆచరణలో లేదని, అన్నారు. కనీసం,ఇప్పటివరకు నిత్యవసరాలు,కూరగాయలు, రాకపోవడంతో ప్రజలుఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు.వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వంపూర్తి విఫలమైందని పేర్కొన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు,వి కృష్ణయ్య, మాట్లాడుతూ తక్షణమే వరదల్లో నీటమునిగిన ఇల్లు అన్నింటికీ నష్టపరిహారం చెల్లించాలని,నిత్యవసరాలు కూరగాయలు బియ్యం తదితర సామాగ్రి అందించి వారిని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు వరదల్లో నీటమునిగిన గ్రామాలన్నింటిలో పర్యటించి ఆదుకోవాలని, విజ్ఞప్తి చేశారు. లేదంటే వరదబాధితులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర నాయకులతోపాటుగా సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్,ఎం.పి.పి కారం లక్ష్మి,స్థానిక ఎం.పి.టి.సి పూనెం ప్రదీప్ కుమార్,స్థానిక మాజీ సర్పంచ్ పిట్టా రామారావు,పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,జిల్లా నాయకులు సోయం చినబాబు, మేకల నాగేశ్వరరావు,ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మహిళా సంఘం నాయకులు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులు ఉన్నా నిర్మాణానికి అడ్డంకులా?

**సివిల్ వివాదంలో పోలీసుల వైఖరిపై కుటుంబ సభ్యుల ప్రశ్నలు**

**నంద్యాల చాగలమర్రి:ఆగస్టు=03 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా చాగలమర్రి పెద్దమక్కనం గొల్ల వీధి పరిధిలోని ఓ స్థల వివాదం కొత్త మలుపు తిరిగింది.తమకు సంబంధించిన స్థలంపై ప్రత్యర్థి కోర్టును ఆశ్రయించగా,తమ వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేసి,స్థలాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు అయితే కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ తాము చేపడుతున్న నిర్మాణ పనులను ప్రత్యర్థి అడ్డుకుంటున్నాడని వారు ఆరోపిస్తున్నారు.దీంతో పలుమార్లు ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం ఉండకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ,స్థానిక పోలీసుల వైఖరి ప్రత్యర్థికి అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తోందని బాధితులు ఆరోపిస్తున్నారు.తమ ఫిర్యాదులను పట్టించుకోకుండా నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పుడు వాటి అమలుకు భంగం కలిగించే చర్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని,చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వాస్తవాలను పరిశీలించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది



# పిఠాపురంలో చౌక ధరలకు సన్నబియ్యం విక్రయ కేంద్రాలు ప్రారంభం





**– పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఊరట తుమ్మల రామస్వామి బాబు**

**– కందరాడ, గొల్లప్రోలులో రైస్ స్టోర్ల ప్రారంభం**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పిఠాపురం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి, రాష్ట్రంలో సంక్షేమం సమాంతరంగా కొనసాగుతున్నాయని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని తక్కువ ధరకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైస్ స్టోర్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పిఠాపురం మండలం కందరాడలోని వెంకటేశ్వర రైస్‌మిల్ సమీపంలో ఏర్పాటు చేసిన రైస్ స్టోర్‌ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం గొల్లప్రోలు పట్టణంలోని రైస్‌మిల్ వద్ద ఏర్పాటు చేసిన మరో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

కార్యక్రమంలో ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు ఒదురి కిషోర్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్లు కదలి ఈశ్వరి, మాల కొండయ్య గండి కొండల రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ.. పెరుగుతున్న జీవన వ్యయ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. నాణ్యమైన బియ్యాన్ని తగ్గింపు ధరలకు అందించడం ద్వారా సామాన్య కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గంలోని ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి రైస్ మిల్లర్ల సహకారంతో సన్నబియ్యాన్ని తక్కువ ధరకే అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాల్లో రైస్ స్టోర్లను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఏఎంసీ చైర్మన్ వకపల్లి దేవి సూర్యప్రకాశ్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ శంకర్, పిఠాపురం మండల అధ్యక్షుడు వెన్న జగదీష్, గొల్లప్రోలు మండల అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్, పిఠాపురం పట్టణ అధ్యక్షురాలు డా. చిక్కాల వరలక్ష్మి, గొల్లప్రోలు టౌన్ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బీజేపీ రూరల్ అధ్యక్షుడు కొండలరావు, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు వల్లూరు సూర్యప్రకాశరావు, డీఎస్‌వో ప్రసన్న, తహసీల్దార్ పి.వి.వి. గోపాలకృష్ణ, ఎంఎస్‌వో సంధ్య, అన్నవరం దేవస్థానం ఇన్‌స్పెక్టీ సభ్యుడు గంజి గోవిందరాజు, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, అధికారులు, రైస్ మిల్లర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌతాళం ఎస్సీ కాలనీ నందు డోర్ టూ డోర్ టిడిపి కార్యక్రమం



**కౌతాళం ఆగస్టు 03 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి,ఉలిగయ్య ఆదేశాల మేరకు,ఎస్సీ కాలనీలో ఏరియాలో సొసైటీ చైర్మన్ అల్లూరు వెంకటపతి రాజు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎస్సీ కాలనీలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటి గడప తొక్కుతూ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి,అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ అభివృద్ధి,సంక్షేమ పాలనను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం దిగ్గజంగా ముందుకు సాగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల ఉపాధ్యక్షులు కురవ వీరేష్, కౌతాళంటౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్,బూత్ కన్వీనర్లు,ఈరన్న,గొట్టయ్య రేవన్న,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు అభివృద్ధిపై చర్చకు సిద్ధం: కాశీంవలి



**నందవరం, అగస్ట్ 03(ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు టీడీపీ సిద్ధంగా ఉందని నందవరం మండల టీడీపీ అధ్యక్షుడు కాశీంవలి అన్నారు. సోమవారం వారు మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల పరిపాలనలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చేసిన అభివృద్ధి పనులు తెలియజేయడానికి తాము బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

# దళితవాడలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి




**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** దళితవాడలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గోపవరం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంబి స్తున్న ఆర్థిక విధానాల వల్ల పేదరికం మరింత పెరుగుతోందని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినా ఇప్పటివరకు కుల గణన జరగలేదని, దీనివల్ల వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాల వద్ద గణాంకాలు లేవని అన్నారు. సుప్రీంకోర్టు పలుమార్లు కుల గణన చేపట్టాలని ఆదేశించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దళితవాడల్లో జులై నెలలో సర్వే నిర్వహించామని, ప్రతి కుటుంబంలో ఆర్థిక బలహీనత, సామాజిక వెనుకబాటు, వివక్షత స్పష్టంగా కనిపించాయని తెలిపారు. దళితవాడల్లో మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డీకేటీ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించకపోవడంతో దళితులు తమ భూముల్లోనే పరాయివారుగా మారుతున్నారని చెప్పారు. పేదల భూములు కబ్జా చేసేవారిపై నాన్ బెయిలబుల్ కేసులు, పిడి యాక్టులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో 17 శాతం నిధులు దళితుల అభివృద్ధికి ఖర్చు చేయాలని, కానీ ఆ నిధులను కొందరు స్వార్థపరులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో ప్రారంభమైన "కాక్రోచ్ ఉద్యమం" భవిష్యత్తులో ప్రతి దళితవాడ నుంచి ప్రారంభమవుతుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్, మండల నాయకులు రాంబాబు, పుష్పమ్మ, యానాదయ్య, సాయి, గోపయ్య, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి తక్షణ మరమ్మతులు చేపట్టాలి

**– బీజేపీ దేశాయ్ గురురాజారావు**



**నందవరం, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** నందవరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా కో-కన్వీనర్ గురురాజ్ దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమంలో భాగంగా నందవరంలో రహదారిని పరిశీలించిన ఆయన, రహదారి మరమ్మతులపై ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల తక్షణ మరమ్మతుల కోసం నిధులు కేటాయించినప్పటికీ నందవరం రహదారికి ఎందుకు మరమ్మతులు చేపట్టలేదని ప్రశ్నించారు. కేటాయించిన నిధులను వినియోగించి గుంతలను వెంటనే పూడ్చి ప్రజలకు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించకపోతే లోకాయుక్తను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎల్ఎల్‌సీ కాలువ చైర్మన్ రామన్నగౌడ్, బీజేపీ నాయకులు కె. శివ, డానియల్, పి. శివ, కాసిం, పొంపయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదుకుంటాం..! అండగాఉంటాం..!





**జిల్లాకలెక్టర్ తో జనసేనపార్టీ అధ్యక్షులు..!**

**వరద బాధితుల జిల్లా కలెక్టర్ పరామర్శ..!**

**వి.ఆర్.పురం,ఆగస్టు3(ప్రజాజ్యోతి ప్రతినిది)** ఆదుకుంటాం, అండగా ఉంటాం,మని జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్,స్పష్టం చేశారు. సోమవారం, వరరామచంద్రాపురం, మండలం విచ్చేసిన ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లా కలెక్టర్, కె.దినేష్ కుమార్,తో పాటు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా, గోదావరి-శబరి వరదల పరిస్థితులు,పోలవరం నిర్వాసితుల సమస్యలు వివరించడం జరిగిందని, వివరించారు. కూటమి, ప్రభుత్వం ఆధ్వర్యం లో జిల్లా యంత్రాంగం, వివిధ శాఖల అధికారుల పనితీరు స్పష్టంగా, ఉందని, యంత్రాం గం, అద్భుతంగా పనిచేస్తున్నారని, విశ్వాసం వ్యక్తం చేశారు. ముంపుకు గురైన ప్రతిగ్రామానికి నిత్యవసర సరుకులు అందజేయాలని, ఆదేశించారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, కొన్ని సూచనలు చేశారు. గత సంవత్సరం, 2025, వరద నష్ట పరిహారం అందజే యాలని, పోలవరం నిర్వాసితుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని,విజ్ఞప్తి చేశానని వివరించారు. ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు, ఆర్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని, వడ్డిగూడెం,పంచాయతీకి సంబంధించి మిగిలిన ఇంటివిలువ నష్టపరిహారం అందజేయాలని కోరానన్నారు. ఈవిషయంపై కలెక్టర్ కె దినేష్ కుమార్,సానుకూలంగా స్పందించి నిత్యవసర సరుకులు రేపటి నుంచి పంపిణీ చేస్తామని, 20 రోజుల్లో గతసంవత్సర వరద నష్ట పరిహారం అందజేస్తామని, పోలవరం,నిర్వశితులపట్ల కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, ప్రభుత్వం సానుకూలంగా ఉందని,సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, చింతూరు ఐ.టీ.డీ.ఎ,ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్, చింతూరు ఎ.ఎస్పీ బొడ్డు హేమంత్,తహసీల్దార్ సరస్వతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వరద బాధితులు,నిర్వాశితులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల ప్రాణాలతో చెలగాటంమా?

ప్రమాదాల పొంచి ఉన్న వేళ



**నందవరం, అగస్ట్ 03 (ప్రజాజ్యోతి)**మండల పరిధిలో ని ముగతి గ్రామం నుండి, నందవరం నాగలదిన్నె మెయిన్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గోతులమయంగా మారిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ ప్రధాన రహదారిపై ప్రయాణం అంటేనే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గడచిన కొన్ని నెలలుగా రహదారిపై ప్రమాదకరమైన గోతులు ఏర్పడినా అధికారులు కనీసం మరమ్మతులు కూడా చేయకపోవడంపై ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముగతి మెయిన్ రోడ్డు నుండి నందవరము నాగులదిన్నె పోయే దారిలో రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ గోతుల్లోకి వర్షపు నీరు చేరి నిలిచిపోవడంతో గుంతలు పడిన విషయం తెలియక వాహనదారులు, మోటార్ సైకిల్ పై వెళ్లేవారు రహదారి అనుకుని ఆ గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. పగటిపూట ఎలాగోలా తప్పించుకుని వెళు బి న్నప్పటికీ, రాత్రి సమయాల్లో ఈ గోతులు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారు. ఇ ఫ్యామిలీతో మోటార్ సైకిల్ పై ప్రయాణించే వారు అయితే మరింత ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా రోడ్డును నూతనంగా నిర్మించి ప్రజలను ప్రమాదాల బారి నుండి కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**తాళ్లపూడి ఆగస్టు 3 ,ప్రజాజ్యోతి న్యూస్** రైతులకు మరింత భరోసా ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. రైతుల భూ హక్కులకు చట్టబద్ధత కల్పించే నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం. తాళ్లపూడి మండలం, తాళ్లపూడి పంచాయతీ వద్ద సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. రైతులకు స్వయంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయనున్నారు. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ప్రభుత్వం జారీ చేస్తున్న ఈ నూతన పాస్ పుస్తకాలతో రైతులకు భూ యాజమాన్యంపై స్పష్టత రావడంతో పాటు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలకు సులభంగా అర్హత లభించనుంది. అనంతరం1,79,861 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, మండల వ్యవసాయ అధికారి రుచిత, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి నామన నామన పరమేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్,సూరపనేని చిన్ని, బిజెపి మండల అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉడతా వీరేంద్ర, జడ్డు శ్రీను, కదలి కిరణ్ కుమార్, కందుల నాగు, నామా నరేంద్ర కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కూచిపూడి గణపతి, సొసైటీ అధ్యక్షుడు అనపర్తి ప్రసాద్ మరియు స్థానిక ప్రజా ప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు

# పథకాల అమలు తీరుపై ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఆరా తీసిన ఎమ్మెల్యే ముప్పిడి





## .సొసైటీ అధ్యక్షుడు కొండబాబు సేవలను కొనియాడిన ఎమ్మెల్యే

**తాళ్లపూడి ,ఆగస్టు3, ప్రజాజ్యోతి న్యూస్** ప్రజా సమస్యలే మా ప్రాధాన్యత అంటూ కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు)ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తలపెట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే ముప్పిడి గ్రామానికి విచ్చేశారు ముందుగా గ్రామస్తులతో కాసేపు ముచ్చటించి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ఎలా అందుతున్నాయనే దానిపై ఎమ్మెల్యే స్వయంగా ఆరా తీశారు.పెంచిన వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లబ్ధి, మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని ఎంతమంది వినియోగించుకుంటు న్నారు చదువుకునే విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యాయ లేదా అనే వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని కులం, మతం, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరగాలి అని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రైతు సంక్షేమానికి కొండబాబు సేవలు ఆదర్శం రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఈ క్రమంలో సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని మరియు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందించడంలో సొసైటీ ఎల్లప్పుడూ ముందుంటుంది. కొండబాబు రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కాబట్టి రైతు బాధలు ఏమిటో ఆయనకు తెలుసుఅని అందుకే రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారని అన్నారు సొసైటీ ద్వారా ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తున్నందుకు ఆయనను అభినందిస్తున్నా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామాల రూపురేఖలే మారుస్తుందని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం బురద జల్లుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ముప్పిడి గ్రామంలో కొన్ని లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును,పాఠశాలను, పుంత రోడ్లను ప్రారంభించారు. త్వరలో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి తానేటి నవీన, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుమలశెట్టి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కూచిపూడి గణపతి, నామా నరేంద్ర కుమార్, చింతపల్లి బుజ్జియ్య, కొర్లపాటి లక్ష్మణరావు, మరిచర్ల శ్రీనివాస్, చెన్నా శ్రీనివాసరావు, యండపల్లి శేఖర్ తో పాటు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు

అధికారుల సేవలకు గ్రామస్థుల ప్రశంసలు

ముందస్తు చర్యలతో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్ సహా అన్ని వసతులు కల్పించిన అధికారులు

కలెక్టర్ కె. దినేష్ కుమార్ మార్గదర్శకత్వంలో నిరంతర సహాయక చర్యలు





**కూనవరం, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** గోదావరి వరదల నేపథ్యంలో కూనవరం మండలంలోని ముంపు గ్రామాల ప్రజలను అధికారులు ముందస్తుగా అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాల్లో అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించారని గ్రామస్థులు అభినందించారు.ముంపు గ్రామాలకు చెందిన నిర్వాసితులు మాట్లాడుతూ, ఎమ్మార్వో, ఎంపీడీవో, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, ఆర్ఐలు సమన్వయంతో పనిచేసి ప్రజలను సకాలంలో పునరావాస కేంద్రాలకు తరలించారని తెలిపారు. తాము చేరుకునేలోపే తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, లైటింగ్, దోమల నివారణ వంటి ఏర్పాట్లు పూర్తి చేసి ఉండటంపై అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.పునరావాస కేంద్రాల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రాత్రి భోజనం సమయానికి అందించడంతో పాటు చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల అవసరాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని సేవలు అందించారని పేర్కొన్నారు. అర్ధరాత్రి వరకు అధికారులు కేంద్రాల్లోనే ఉండి ప్రతి కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించడం అభినందనీయమని అన్నారు.జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ నేతృత్వంలో వరద నిర్వహణ, ప్రజల తరలింపు, పునరావాసం ఆహారం, వైద్య సేవలు, పారిశుధ్యం, విద్యుత్, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.పునరావాస కేంద్రాల్లో ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మార్గదర్శకత్వంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వల్ వెల్లడించారు.

# ఘనంగా నిర్వహించిన తల్లిపాలు వారోత్సవాలు



**అనంతగిరి మండలం. ఆగస్టు 3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మనసులో అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సి.డి.పి.ఓ సుగుణ ఆధ్వర్యంలో సోమవారం చిలకల గడ్డ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఆగస్టు1. నుండి7. తేదీ వరకు వారం రోజులు పాటు ప్రతి అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలునిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా సోమవారం నాడు చిలకల గేడ్డ పంచాయతీలో కార్యక్రమము నిర్వహించగా

**అనంతగిరి సి.డి.పి.ఓ సుగుణ మాట్లాడుతూ**

పుట్టిన వెంటనే పాలు పట్టించడం వల్ల వచ్చే ప్రాముఖ్యతను గూర్చి వివరించడం జరిగినది. ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే బిడ్డకు పట్టించాలని ఆరు నెలల నుండి రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారాన్ని బిడ్డకు అందించడం వల్ల బిడ్డల్లో శారీరక మానసిక ఎదుగుదల మంచిగా ఉంటుందని ఆరోగ్యవంతమైన బిడ్డలుగా ఎదుగుతారని తెలిపారు.కార్యక్రమంలో అనంతగిరి తహసిల్దార్ వీరభద్ర చారి.ఏ.ఓ రంగారావు.హౌసింగ్ ఏ.ఇ నాగేశ్వరరావు. ఏ.పి.ఆర్.డి ఓ వెలుగు ఏ.పీ.ఎం. చిలకలగెడ్డ సెక్టార్ సూపర్వైజర్.గ్రామ పెద్దలు.అర్హులైన లబ్ధిదారులు. పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలు. పంచాయతీ సెక్రటరీ. ఏ.ఎన్.ఎం. మహిళా పోలీసు.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఊహించని వరదలు..! డేరాల క్రింద జీవనం..!

పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు..!



**వి.ఆర్.పురం,ఆగస్టు3(ప్రజాజ్యోతి ప్రతినిధి)** మండలంలో ఊహించని,గోదావరి వరదలు డేరాలక్రిందజీవనం,ఇల్లువిడిచి డేరాలక్రింద ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, అధికారులను కోరారు.సోమవారం,వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరదలవలన ఇల్లు మునిగి పోయి,సామాన్లతో రేఖపల్లి సచివాలయం ప్రాంగణంలో డేరాలువేసుకోని అరకొర వసతులతో,ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వడ్డిగూడెం, పంచాయతీ, వడ్డిగూడెం,కాలనీ గ్రామప్రజలను,నిత్యావాసరాలు ఇచ్చి ఆదుకోవాలని సూచించారు.వారిని వారి ఇబ్బందులను, చూసి చలించిపోయారు. అధికారులతో మాట్లాడి పరిస్కారందిశగా ఆదుకుంటామని పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో బాగుల ప్రమీళా రాణి, పెదపెట్ల పవన్ కళ్యాణ్,బాగుల అంజనరావు, మాచర్ల వేణుబాబు, ముత్యాల సాయికుమార్,తదితరులు ఉన్నారు.

## జగన్ పర్యటనను విజయవంతం చేయండి వంబోలు పోసిబాబు



**తాళ్లపూడి ,ఆగస్టు 3 ,ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి లో ఈ నెల 5 వ తేదీన పొగాకు రైతులు, సామాన్య ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు దేవరపల్లి విచ్చేస్తున్న మాజీ సిఎం జగన్ రాకకు వైకాపా నాయకులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు వైకాపా జిల్లా కల్చరల్ యాక్టివిటీ వింగ్ సెక్రటరీ వంబోలు పోసి బాబు తెలిపారు. మండలంలోని తన తోటి నాయకులతో చర్చించి తమ అధినాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని తాళ్లపూడి మండలంలో ఉన్న వైకాపా నాయకులు అందరూ సమిష్టి కృషితో కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుండి బుధవారం ఉదయం 9 గంటలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో బయలుదేరి తమ నాయకుడికి మద్దతు ఇస్తూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు

## బీసీల హక్కుల సాధనకై ఢిల్లీ బాట పట్టిన బ్రహ్మంగారిమఠం బీసీ నాయకులు



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి ఆగస్టు3** బ్రహ్మంగారిమఠం మండలం నుండి హలో బీసీ చలో ఢిల్లీ' కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన జాతీయ బీసీ చైతన్య సమితి నాయకులు హలో బీసీ చల్లో ఢిల్లీ ఆగస్టు 5, 6, 7 తేదీన ఢిల్లీలో జాతీయ బీసీ చైతన్య సమితి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరుతున్న వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రమణ, రాష్ట్ర కమిటీ నాయకులు ఆర్ సి. మస్తాన్, జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు, బ్రహ్మంగారిమఠం అధ్యక్షులు. ఎం. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి. ఎ.గుర్రయ్య లు వెళ్లడం జరిగింది.

## విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్
- రూ.26 లక్షలతో నిర్మించిన నూతన పాఠశాల భవనాల ప్రారంభోత్సవం



**ఆమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:**విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని వీరమల్లిపేట గ్రామం బురిడీవలస కాలనీలో రూ.26 లక్షల వ్యయంతో సమగ్ర శిక్ష నిధుల ద్వారా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాలను ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవి కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులు ఆహ్లాదకర మైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.సమగ్ర శిక్ష నిధులతో నిర్మించిన ఈ నూతన భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారా యణ మండల అధ్యక్షులు అంబల్ల రాంబాబు ,తర్లాడ సురేంద్ర కిల్లి సిద్దార్థ ,ప్రజాప్రతిని ధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిపై రైతులు సంపూర్ణ హక్కులు కలిగి ఉండాలి

- భూ యాజమానులు హక్కులను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోంది
- రాజముద్రతో అందజేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు రైతుల హక్కులను శాశ్వత ధృవీకరిస్తాయి
- ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** అక్కులపేటలో మీ భూమి మీ హక్కు కార్యక్రమం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, భూమిపై రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. భూ యజమానుల హక్కులను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం పారదర్శక విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ రాజముద్రతో అందజేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు రైతుల ఆస్తి హక్కులకు శాశ్వత ధ్రువీకరణగా నిలుస్తాయని చెప్పారు.రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలను సులభంగా పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షురాలు తమ్మినేని సుజాత మండల అధ్యక్షులు నూకరాజు బొడ్డేపల్లి గౌరీపతి ,రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అందుబాటులోకి తొలి ప్రైవేట్ ఆయిల్ పామ్



**ఖమ్మం :** తెలంగాణలో తొలి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ఖమ్మం జిల్లా అంజనాపురంలో ఈ నెల 20న ప్రారంభం కానుంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడితో 113.5 ఎకరాల్లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి ఉపాధి లభించనుంది. మలేసియా భాగస్వామ్యంతో దేశంలోనే తలమానికంగా నిలిచే సీడ్ గార్డెన్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మరో ఆరు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రముఖ గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీలో ఈ మెగా ప్రాజెక్టును నిర్మించింది. దాదాపు రూ.300 కోట్ల భారీ పెట్టుబడితో 113.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ సమీకృత పరిశ్రమను ఈ నెల 20న ప్రారంభించేందుకు సంస్థ సర్వ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఆహ్వానించారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 700 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఈ పరిశ్రమలో ఇప్పటికే నర్సరీ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతుండగా.. దాదాపు మూడు లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1.40 లక్షల మేలైన మొక్కలను రైతులకు సరఫరా చేశారు. ఈ పరిశ్రమ పరిధి కిందికి సంగారెడ్డి జిల్లాతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని 12 మండలాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ సరికొత్త ఫ్యాక్టరీతో తెలంగాణలో ఆయిల్‌పామ్ పరిశ్రమల సంఖ్య నాలుగుకు చేరుకోనుంది. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలోని అప్పారావుపేటలో గంటకు 90 టన్నులు, అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, సిద్దిపేట జిల్లా నర్మెటలో గంటకు 30 టన్నులతో కర్మాగారాలు నడుస్తుండగా.. అంజనాపురం కర్మాగారం గంటకు 15 టన్నుల సామర్థ్యంతో అందుబాటులోకి వస్తోంది. ఇదే కాకుండా కల్లూరుగూడెం, బీచ్‌పల్లి, ఇంచర్ల, పెద్దరాత్‌పల్లి, సంకిరెడ్డిపల్లి, యాచారంలలో నిర్మాణ దశలో ఉన్న మరో ఆరు కర్మాగారాలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టులో ఏర్పాటు కానున్న సీడ్ గార్డెన్ దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మలేసియా కంపెనీ భాగస్వామ్యంతో గోద్రెజ్ సంస్థ ఈ విత్తన తోటను అభివృద్ధి చేస్తోందని ఆయన తెలిపారు. దీని ద్వారా రైతులకు తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాల విత్తనాలు లభిస్తాయని ఇవి అంతర్గత పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రైవేటు సమీకృత పరిశ్రమ రాకతో తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం మరింత వేగంగా పెరగనుందని ఆయన వెల్లడించారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా అధిక లాభాలను ఇచ్చే వాణిజ్య పంటలను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే

**విశాఖపట్నం :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో అసలైన పాత్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వైఎస్సార్సీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. భూసేకరణ పూర్తి చేయడం, కోర్టు చిక్కులను తొలగించడం, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం వంటి కీలక నిర్ణయాలు జగన్ హయాంలోనే జరిగాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు, చంద్రబాబు 'కొబ్బరికాయ కొట్టింది నేనే, గుమ్మడికాయ కట్టింది నేనే' అని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఎవరైనా కొబ్బరికాయ కొట్టగలరని ఎద్దేవా చేశారు. అసలైన ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులను 81% జగన్ ప్రభుత్వం మాత్రమే పూర్తి చేసిందని తెలిపారు.

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన పర్వత సురేష్



**శంఖవరం : ఆగస్టు 3, (ప్రజాజ్యోతిన్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు మండలంలో గల శంఖవరం గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్నవరం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ పర్వత సురేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.పర్వత సురేష్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు


## తల్లిపాలే శిశువుకు తొలి టీకా సూపర్వైజర్ శ్రీదేవి





**సీకే దిన్నె, ఆగస్టు 3:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సీకే దిన్నె బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం లో గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ, తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని తెలిపారు. పుట్టిన వెంటనే గంటలోపే ముర్రుపాలు (కొలస్ట్రం) పట్టించాలని, అదే శిశువుకు తొలి టీకా వంటిదని పేర్కొన్నారు. జననం నుంచి తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు తాగడం వల్ల శిశువులో రోగనిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవేటి వారోత్సవాలకు ముస్తాబైన నీలమణి దుర్గ ఆలయం.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం శ్రీకాకుళం** విద్యుత్ కాంతుల్లో శ్రీ నీలమణి దుర్గమ్మ ఆలయం.. రేపే ఆవేటి వారోత్సవాలు పాతపట్నంలో ప్రసిద్ధ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆవేటి వారోత్సవాలకు ఆలయాన్ని విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రేపు మంగళవారం నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు ఆలయ చైర్మన్ అక్కంద్ర సన్యాసి రావు, ఈవో వాసుదేవరావుల నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, మజ్జిగ సరఫరా, ప్రసాదం పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకల్లో భక్తులు విశేషంగా పాల్గొని, అధికారులకు సహకరిస్తూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని చైర్మన్ సన్యాసి రావు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల సమీపంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆత్మహత్య

-- పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకొని మృతి



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** బద్వేలు రూరల్ పరిధిలోని గోపవరం మండలం రామిరెడ్డిపాలెం ఎంపీపీ పాఠశాల లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సోమవారం ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. మృతుడు గువ్వల మల్లెం కొండయ్య వయస్సు 45 సంవత్సరాలు. తండ్రి చిన్న కొండయ్య. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఆయన గోపవరం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వారు. రోజూలాగే సోమవారం ఉదయం స్వ గ్రామం బ్రాహ్మణపల్లి నుంచి పాఠశాలకు వచ్చారు. సుమారు పదేళ్ల క్రితం కలసపాడు లో విధులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్డుపై అకస్మాత్తుగా ఎదురైన దృశ్యంతో తీవ్ర భయానికి గురై వాస్మాల్ సేవించారని సమాచారం. అప్పటి నుంచి చికిత్స పొందుతున్నారు. గత మూడు రోజులుగా మందులు అందుబాటులో లేకపోవడంతో ఈరోజు కూడా మందు వేసుకోకుండానే విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో పాఠశాల నుంచి బయటకు వచ్చిన ఆయన చేతిలో కట్టెల సంచి, పెట్రోల్ బాటిల్ ఉండటాన్ని విద్యార్థులు గమనించారు. కొద్దిసేపటికే పాఠశాలకు సమీప ప్రాంతంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న బద్వేలు రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగారావు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వార్డు అభివృద్ధి

డాక్టర్ పత్తి హిమబిందు




**గుంతకల్లు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రతి ఇంట సంక్షేమ, ప్రతి వార్డు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, గుంతకల్ టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సూచనలతో సోమవారం పట్టణంలోని 65వ బూత్ లో గల 17వ వార్డు లో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొని కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంద న్నారు. రైతులు, మహిళ లు, విద్యార్థులు, పేదల సంక్షేమానికి ఇచ్చిన హామీల ను అమలు చేస్తూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ మని ఆమె పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్, అన్న క్యాంటీ న్లు, పెన్షన్ల పెంపు, అన్నదా త సుఖీభవ వంటి కీలక సంక్షేమ పథకాలతో పాటు వార్డుల మౌలిక సదుపా యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్య త ఇస్తోందని డాక్టర్ పతి హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే ఎస్ ఎస్ అధ్యక్షుడు వాల్మీకి కదిరప్ప, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ప్రతినిధులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఫోన్ పే లేనివారికోసం విద్యుత్ బిల్లు చెల్లించేందుకు కౌంటర్ ఏర్పాటు చేయండి: సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్



**గుంతకల్లు ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** గతంలో విద్యుత్ చార్జీలు చెల్లించాలంటే లిక్విడ్ డబ్బుతో చెల్లించే వారు లేదా ఫోన్ పే చెల్లించే వారు నీ కానీ లిక్విడ్ డబ్బులు అవసరం లేదు ఫోన్ పే లో అమౌంట్ వేసుకొని కరెంట్ బిల్లు చెల్లించండి అని విద్యుత్ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంద ని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మండిపడ్డా రు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు లిక్విడ్ డబ్బులు అవసరం లేదు ఫోన్ పే లో అమౌంట్ వేసుకొని కరెంటు బిల్లు చెల్లించండిని విద్యుత్ అధికారులు చెప్పడం చాలా బాధాకరమని ఫోన్ పే లేనివారు కి ఇది ఒక పెద్ద సమస్యగా మారుతుందనీ అన్నారు.మీరు అటువంటి వారిపైన సౌహృదయంతో గుంతకల్లు పట్టణంలో విద్యుత్ ఖాతాదారులకు అనుకూలమై నటువంటి ప్రాంతంలో ఒక అకౌంటు ఏర్పాటు చెయ్యాలని అన్నారు.డబ్బు ఉన్న వారు మాత్రమే చెల్లించాలని ఒక ప్రకటన ద్వారా విద్యుత్ అధికారులు తెలియజేస్తే, విద్యుత్ వినియోగదారుల కు సౌలభ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు.

## మహిళను మోసం చేసిన కేసులో నిందితుడికి 10 ఏళ్లు కఠిన కారాగార శిక్ష




**తాళ్లపూడి, ఆగస్టు 3, ప్రజాజ్యోతి న్యూస్** వివాహం చేసుకుంటానని నమ్మించి మహిళను మోసం చేసిన కేసులో ఏలూరు ఐదవ అదనపు జిల్లా స్పెషల్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. నిందితుడైన దూడలు ఏడుకొండలుకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ 5,000 జరిమానా విధించింది. తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామానికి చెందిన గన్ని ఏస్తేరు రాణి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. బాధితురాలు స్థానిక బట్టల షాపులో సేల్స్ గర్ల్ గా పనిచేస్తుండగా, అదే షాపులో పనిచేస్తున్న ఏడుకొండలతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారింది. ఏడుకొండలు తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతో ఇద్దరూ సన్నిహితంగా మెలిగారు. ఈ క్రమంలో బాధితురాలు పలుమార్లు గర్భవతి కాగా, నిందితుడు గర్భస్రావం చేయించాడు. ఆ తర్వాత ఏడుకొండలకు వేరే మహిళతో పెళ్లి సంబంధం కుదిరిన విషయం తెలియడంతో బాధితురాలు నిలదీసింది. దీనికి ఏడుకొండలు నిన్ను పెళ్లి చేసుకునేందుకు నీకు క్యారెక్టర్ లేదు అంటూ మాట్లాడటంతో బాధితురాలు తీవ్ర మనస్తాపానికి గురై 28/05/2023 వ తేదీన ఆత్మహత్యకు ప్రయత్నించింది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆమెను కాపాడి కొవ్వూరు, అనంతరం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించారు.ఈ ఘటనపై తాళ్లపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అప్పటి సిఐ ఛార్జిషీట్ పూర్తిచేసి దాఖలు చేశారు. కోర్టులో జరిగిన విచారణలో ప్రస్తుత సిఐ కె.విజయకుమార్, ఎస్ఐ టి.రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచడంతోవాదనలు విన్న న్యాయమూర్తి నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, ?5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ తీర్పుపై పోలీసు అధికారులు మాట్లాడుతూ మహిళలను మోసం చేసి వారి జీవితాలతో ఆడుకోవడం చట్టరీత్యా తీవ్రమైన నేరమనిఇటువంటి కేసుల్లో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు

# ‘ది ప్యారడైజ్’తో నాని కొత్త రికార్డు.. ప్రీ రిలీజ్ బిజినెస్‌లో కెరీర్ బెస్ట్!



నేచురల్ స్టార్ నాని మార్కెట్ రోజురోజుకూ విస్తరిస్తుండగా, ఆయన నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. థియేట్రికల్ హక్కుల వ్యాపారంలో ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదు చేసిన చిత్రంగా నిలిచే దిశగా దూసుకెళ్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్ రూ.82 కోట్ల నుంచి రూ.84 కోట్ల వరకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో నాని మార్కెట్ స్థాయి మరో మెట్టుకు చేరిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వీశీజఱవం సినిమా నైజాం థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుమారు రూ.37 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందంలో రికవరీ క్లాజ్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ డీల్‌లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ, నిర్మాత సుధాకర్ చెరుకూరి భాగస్వాములుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. నైజాం ప్రాంతంలోనే ఈ స్థాయి బిజినెస్ జరగడం నాని కెరీర్‌లో అరుదైన మైలురాయిగా భావిస్తున్నారు. కోస్తాంధ్ర హక్కుల కోసం కూడా డిస్ట్రిబ్యూటర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు సమాచారం. అక్కడ కూడా సుమారు రూ.35 కోట్ల స్థాయిలో బిజినెస్ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటు రాయలసీమ (సీడెడ్) హక్కుల విషయంలో నిర్మాతలు రూ.12 కోట్ల నాన్-రిఫండబుల్ అడ్వాన్స్ కోరుతున్నట్లు తెలుస్తోంది. పలువురు డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి చూపుతున్నప్పటికీ, తుది ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో నాని నటించిన ‘హిట్ 3’ సినిమా సుమారు రూ.40 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్‌తో ఆయన కెరీర్‌లో అత్యధిక రికార్డు సృష్టించింది. ఇప్పుడు ‘ది ప్యారడైజ్’ ఆ సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తూ కొత్త బెంచ్‌మార్క్‌ను నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. ‘దసరా’, ‘సరిపోదా శనివారం’ వంటి వరుస విజయాలతో నాని పాన్ ఇండియా మార్కెట్ మరింత బలపడిందని ఈ బిజినెస్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ‘ది ప్యారడైజ్’ ను సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదలకు ఒక రోజు ముందు అంటే సెప్టెంబర్ 23న ఇండియా, ఓవర్సీస్ మార్కెట్లలో ప్రత్యేక ప్రీమియర్ షోలను కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.



# వీళ్లకు వయసు పెరుగుతోందా? తగ్గుతోందా?

డైట్, గ్లామర్ మెంటైన్ చేయాలంటే సామాన్యులకు కష్టం గానీ సెలబ్రిటీలకు చాలా సింపుల్. ఎందుకంటే కొందరు 50-60 ఏళ్లొచ్చినా సరే యంగ్‌గా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తుంటారు. ఇప్పుడు సెలబ్రిటీ జంట సూర్య-జ్యోతిక కూడా అలానే షాకిచ్చారు. వీళ్లు కలిసి దిగిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత 30 ఏళ్లుగా నటుడిగా చేస్తున్న సూర్య.. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వచ్చే వారం ఈ మూవీ థియేటర్లలోకి రానుంది. దీని ప్రమోషన్లలో ఓ పక్క బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు భార్యతో కలిసి ఓ మ్యాగజైన్ కోసం ఫొటోషూట్‌లో పాల్గొన్నాడు. బ్లాక్ అండ్ వైట్, కలర్ గ్రేడింగ్‌తో ఉన్న ఈ ఫొటోల్లో డిజైనర్ దుస్తుల్లో వీళ్లిద్దరూ కనువిందు చేశారు. ఇవి చూసిన చాలామంది వీళ్లకు వయసు తగ్గుతోందా? అని మాట్లాడుకుంటున్నారు. సూర్య సినిమాలతో బిజీగా ఉండగా జ్యోతిక కూడా సెకండ్ ఇన్నింగ్స్‌లో హిందీలో మూవీస్ చేస్తోంది. కొన్నాళ్ల క్రితం ఈమె ‘సిస్టమ్’ అనే వెబ్ సిరీస్ చేసింది. తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్న దీనితో సక్సెస్ అందుకుంది.

# ‘అగధ’ ట్రైలర్ విడుదల.. మంత్ర తంత్రాల రహస్యాలతో ఉత్కంఠ రేపుతున్న ఎంఎస్ రాజు!




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ ‘అగధ’ ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ ద్వారా బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. అందులో భాగంగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్తోంది. ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టరీ, ఆధ్యాత్మికత, మంత్ర తంత్రాల నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. “మంత్ర తంత్ర విద్యలకు అందని శక్తి ఉంది… దాని గురించి నాకు తెలియాలి” అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాలో అతీంద్రియ శక్తులు, రహస్యాల చుట్టూ తిరిగే కథ ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ట్రైలర్‌కు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఉత్కంఠను పెంచేలా ఎంఎస్ రాజు కథనాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మిస్టరీతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను సమతూకంగా మేళవించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కామాక్షి భాస్కర్ల తన పాత్రలో ఎంతో ఎమోషన్‌ను ప్రదర్శించగా, శ్రవణ్ రెడ్డి కూడా కథలో కీలకమైన పాత్రలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. వీరితో పాటు ఇతర నటీనటులు కూడా కథకు తగ్గట్టుగా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఎంఎస్ రాజు గతంలో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో విజయాలు అందుకున్నప్పటికీ, ఈసారి పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అతీంద్రియ శక్తులు, మంత్ర తంత్రాలు, పురాతన రహస్యాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉంది. ఇప్పటికే ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. విజువల్స్, కాన్సెప్ట్, కామాక్షి భాస్కర్ల నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ‘అగధ’ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాల్సి ఉంది.

# నాని సమర్పణలో నితిన్ కొత్త చిత్రం ‘అలియాస్ రుక్మిణీ’ టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి రేపిన మేకర్స్!

హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి ‘అలియాస్ రుక్మిణీ ’ అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ‘గరం గోపాల్’, ‘ఆమెకు ఆమెంటే ఇష్టం’, ‘వత్రం వెంకన్న’ వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా ‘రుక్మిణి’ అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది.ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ “ఆమె నా భార్య” అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. ‘అలియాస్ రుక్మిణి’ అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది. నితిన్ కెరీర్‌లో ఇది మరో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం అని తెలుస్తోంది. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో పాటు ఒక ప్రత్యేకమైన కాన్సెప్ట్‌ను ఈ సినిమాలో మేకర్స్ చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది.నాని సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గతంలో నాని నిర్మాణంలో వచ్చిన పలు చిత్రాలు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకాదరణ కూడా పొందాయి. దీంతో ‘అలియాస్ రుక్మిణి’ కూడా కంటెంట్ ఆధారిత చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలోనే హీరోయిన్, ఇతర నటీనటులు, విడుదల తేదీకి సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం ప్రకటించనుంది. టైటిల్ గ్లింప్స్‌తోనే ఆసక్తిని పెంచిన ‘అలియాస్ రుక్మిణి’ ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,